వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు





## ఇంటర్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు



16లో.. కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

2 లో..



# ఊపందుకున్న.. ఎమ్మెల్సీ ప్రచారం

**వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త :** నల్గొండ ,వరంగల్ ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికకు ప్రచారం ఊపందుకుంది. మరో వారం రోజుల్లో అంటే ఈనెల 27 న పోలింగ్ జరగనుంది. 25 న ప్రచారం ముగింపు కానుంది... ఇక ప్రచారానికి ఐదు రోజులు మాత్రమే ఉండడంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న ఒక్క బీజేపీ పార్టీ మినహా రాష్ట్రంలో అధికార పార్టీ అయిన కాంగ్రెస్ మరో ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించకపోవడం ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.. అధికార ప్రతిపక్ష పార్టీలు అధికారికంగా తమ అభ్యర్థులను ప్రకటించకపోయినా అనధికారికంగా కొందరు అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తున్నారు.. మరో వారం రోజుల్లో మాత్రమే ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో దూరప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు అభ్యర్థులు తాయిలాలు ప్రకటిస్తున్నారు వారు ఎన్నికలకు రావడానికి కారు సౌకర్యంతో పాటు నగదు కూడా ఇస్తున్నట్లు సమాచారం..

ఈనెల 25 న ప్రచారం ముగింపు.. 27 న పోలింగ్

12 జిల్లాలు 25,797 మంది ఓటర్లు .. పోటీపడుతున్న 19 మంది అభ్యర్థులు

తొలిసారి ఉపాధ్యాయేతర బిసి అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ పోటీ పై ఉత్కంఠ

ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యత రాగం, అంతే దీటుగా ఒక్కటైన మరో సామాజిక వర్గం

అధికార కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఝలక్

# అటవీ అధికారుల దౌర్జన్యం?

పోడు విషయంలో మహిళా రైతులపై చేయి చేసుకున్న అధికారులు

పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు

దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే



2 లో..

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి20, ప్రభాత వార్త: భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలోని కొంత మంది రైతులపై భూపాలపల్లి ఫారెస్ట్ అధికారులు అక్రమంగా దాడి చేసీ బూటు కాళ్లతో అంటూ అరాచకం సృష్టించారు. రైతులు వారి తాత ముత్తాతల నుండి తమపోడు భూముల్లో సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం తమ భూముల్లో వ్యవసాయ పనులు చేస్తుండగా ఫారెస్ట్ అధికారులు జెసిబిలతో రైతుల వద్దకు వెల్లి ఈ భూములు అటవిశాఖ భూములని, వీటిలో ఎలాంటి సాగు చేయకూడదని నోటికి వచ్చిన విధంగా బూతులు తిడుతూ వ్యవసాయ పనులు చేస్తున్న రైతులను తాళ్లతో కట్టేసి తమ బూటు కాళ్లతో తన్నుతూ పిడిగుద్దులు గుద్దుతూ రైతులను తీవ్రంగా గాయపరిచారు.

# హత్యకు కారణమేంటో?



3లో..

రాజకీయ కక్షనా.. భూ తగాదానా..!?

సర్వత్రా చర్చనీయాంశమైన లింగమూర్తి మర్డర్..

పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు..?

పరారీలో ఉన్న ఇద్దరి కోసం పోలీసుల గాలింపు..

## సుబేదారి పరిధిలో జరిగే ఆటో డ్రైవర్ల

# హత్యలకు బాధ్యులు ఎవరు?

మొన్న అదాలత్ జంక్షన్ , నిన్న హంటర్ రోడ్డు లో జరిగిన హత్యలు

నగరంలో విచ్చలవిడిగా డ్రగ్స్, గంజాయి సరఫరా

నగరంలో శాంతి భద్రతల పై ఫోకస్ ఏది !

నిద్రమత్తులో పెట్రోలింగ్ వ్యవస్థ..

రోజురోజుకు పెరుగుతున్న హత్యలు...



2లో..

# ఊపందుకున్న ఎమ్మెల్సీ ప్రచారం

మొదటిపేజీ తరువాయి

ఇక స్థానిక ఓటర్లకు ప్రలోభాల పర్వం మొదలైంది.. ఎన్నికల ముందు ఇచ్చే నగదుతో పాటు తాము గెలిచాక ఓటర్లకు ఏ పథకాలు చేపడతామో ముందే హామీలు గుప్పిస్తున్నట్లు సమాచారం..

**12 జిల్లాలు, 25,797 మంది ఓటర్లు,19 మంది అభ్యర్థులు..**

నల్గొండ ,ఖమ్మం, వరంగల్ జిల్లా టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో 12 జిల్లాలు ఉండగా 25, 797 మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. ఈ ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

**తొలిసారిగా ఉపాధ్యా యేతర బిసి అభ్యర్థి సుందర్ రాజ్ పోటీపై ఉత్కంఠ**

గతంలో జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు మాత్రమే పోటీ చేసేవారు అందుకు భిన్నంగా ఈసారి ప్రైవేట్ ఉపాధ్యాయులకు కూడా ఓటు హక్కు రావడం ఒక ఎత్తు అయితే ఉపాధ్యాయతర అభ్యర్థి బీసీ కార్డుతో పోటీ చేయబోతున్న మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పోటీ చేస్తుండడంతో ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి.. దీనికి తోడు గత ఎన్నికల్లో ఎప్పుడు లేని విధంగా ఈసారి బీసీల ఐక్యత రాగం వినిపిస్తోంది..

**అధికార పార్టీ కాంగ్రెస్ కు తీన్మార్ మల్లన్న ఝలక్**

అధికార పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తమ అధిష్టానం ధిక్కరించి బీసీ అభ్యర్థులు సుందర్ రాజ్ యాదవ్, పూల రవీందర్ కు బాహాటంగా మద్దతు ప్రకటించి అధికార పార్టీకి సవాల్ విసిరారు. ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో ఏ అభ్యర్థి చేయని విధంగా భారీ బహిరంగ సభ నిర్వహించి మా బీసీల ఓట్లు బీసీలకే వేస్తామని రెడ్ల ఓట్లు తమకొద్దని పెద్ద సాహసమే చేశారు. కచ్చితంగా బీసీలు బీసీ అభ్యర్థికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఒకవేళ బిసి ఓటరు వేరే యూనియన్ లో ఉంటే ఆ యూనియన్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి రెండవ ప్రాధాన్యత ఓటు మాత్రం కచ్చితంగా బిసి లకే వేయాలని బీసీ నాయకులు అంతా ఖరాఖండిగా ప్రచారం చేస్తున్నారు.. గత రెండు మూడు రోజులుగా బీసీల విద్యాసంస్థల్లో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసి బీసీ అభ్యర్థులను గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు..


**బీసీలకు దీటుగా ఒక్కటైన మరో సామాజిక వర్గం..**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలంతా ఒక్కటై బీసీ అభ్యర్థులకే ఓటు వేయాలని ఐక్యత రాగం వినిపిస్తున్న దశలో అంతే దీటుగా బీసీలకు వ్యతిరేకంగా ఉన్న మరో నాన్ బీసీ సామాజిక వర్గం కూడా ఒక్కటైనట్లు సమాచారం.. పార్టీలకు యూనియన్లకు సంబంధం లేకుండా తమ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు మాత్రమే మొదటి, రెండవ, మూడవ ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది...

**పోటీలో ఉన్న 19 మంది అభ్యర్థులు వీరే..**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడి తమ అదృష్టాన్ని పరీక్షకు పోతున్నారు. ఎన్నికల బరిలో పింగిలి శ్రీ పాల్ రెడ్డి, పులి సరోత్తం రెడ్డి, లింగిడి వెంకటేశ్వర్లు, ఆర్వ స్వాతి, అలుగుబెల్లి నర్సిరెడ్డి ,కంటే సాయన్న, కొలిపాక వెంకటస్వామి ,గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రమోహన్ ,చంద్రశేఖర్ ,జంకిడి కైలాసం, శంకర్ ,పురుషోత్తం రెడ్డి తలకోల, వెంకట రాజయ్య, దామెర బాబురావు ,శ్రీపాల్ రెడ్డి పింగిలి, పూల రవీందర్ ,బంక రాజు ,సంగంరెడ్డి సుందరాజ్ యాదవ్ లు పోటీ పడుతున్నారు. ఈనెల 25 వరకు ప్రచారం ముగింపు ,27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ముగియనుంది.

# సుబేదారి పరిధిలో జరిగే ఆటో డ్రైవర్ల హత్యలకు బాధ్యులు ఎవరు?



ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ సుబేదారి పరిధిలోని అదాల జంక్షన్ హంటర్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో రౌడీ మూకలు పేట్రేగిపోతున్నారు రోజురోజుకు హత్యలు పెరిగిపోతూ రౌడీలు రాజ్యమేలుతున్నారు మొన్న అదాలత్ జంక్షన్లో ఇద్దరు ఆటో డ్రైవర్ల మధ్య జరిగిన గొడవలు ఒక ఆటో డ్రైవర్ కత్తితో దాడి చేసి అందరూ చూస్తుండగా హతమార్చాడు ఈ సంఘటన సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధికి జిల్లా కోర్టుకు కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ భయం అనేది లేకుండా అందరూ చూస్తుండగా వ్యక్తిని కత్తితో పొడిచి చంపాడు ఈ ఘటన మరువక ముందే నిన్న హంటర్ రోడ్ లో మరో ఆటో డ్రైవర్ హత్య మిస్టరీగా మారింది ఈ ఘటన హత్య ఆత్మహత్య అనేది పోలీస్ విచారణలో తేలాల్సి ఉంది ఈ మధ్యకాలంలో హంటర్ రోడ్ న్యూ శాంపేట సుబేదారి పరిధిలో డ్రగ్స్ గంజాయి సరఫరా విచ్చలవిడిగా పెరిగిపోయి ఈ హత్యలకు కారణంగా మారుతుందని నగరవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు ఇప్పటికైనా హనుమకొండలో శాంతిభద్రతలపై పోలీసులు ఫోకస్ చేసి పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టపరిచి నగరాన్ని ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని నగరవాసులు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు

# అటవీ అధికారుల దౌర్జన్యం.?

ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న తమ భూములను అటవీశాఖ అధికారులు లాక్కోవద్దని కాళ్లు మొక్కిన వినకుండా రైతులకు కాళ్లు కట్టేసి కాళ్లతో తన్నుకుంటూ తమ వాహనాల్లో తీసుకెళ్లారు. కొంతమంది మహిళా రైతులు అటవీ శాఖ అధికారుల దాడికి స్పృహ కోల్పోవడంతో గ్రామస్తులు ఆ మహిళా రైతులను జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి తీసుకురావడంతో చికిత్స పొందారు. ఆస్పత్రిలో చికిత్స పొందిన మహిళా రైతులు పట్టెం శారద, శ్రీరాముల విజయలు మాట్లాడుతూ భూపాలపల్లి మండలంలోని హాజం నగర్ గ్రామంలో గత 40 సంవత్సరాలుగా తమ తాత ముత్తాతల నుండి ఇప్పటివరకు 11 మంది రైతులం 25 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నామన్నారు. ఈ విషయం అటవీశాఖ అధికారులకు సైతం తెలుసునన్నారు. గత ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూముల వద్దకు వచ్చి ఫారెస్ట్ అధికారులు మేము ఎవరిని ఇబ్బంది పెట్టమమ్మా... ఎన్నో ఏండ్లుగా భూమి సాగు చేసుకుంటున్నారు. కాబట్టి ఆ భూమి మీదేనని స్వయానా ఫారెస్ట్ అధికారులే తమకు చెప్పారన్నారు. మరికొంతమంది అధికారులు తమ భూముల వద్దకు వచ్చి మేము మీలాంటి కూలి వాళ్లమేనని, తమకు కొన్ని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయగా లక్షల్లో డబ్బులను ఫారెస్ట్ అధికారులకు అందజేశామన్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం తమ భూముల్లో సాగు పనులు చేసుకుంటూ ఉండగా జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి తమ శాఖలోని 150 మంది కిందిస్థాయి అధికారులు, సిబ్బందితో జెసిబిలు తమ వెంట తీసుకొని వచ్చి తాము సాగు చేసుకుంటున్న భూములు అటవీశాఖయని, ఈ భూముల్లో సాగు చేయ వద్దంటూ తమను బెదిరింపులకు గురి చేస్తూ తమ సాగు భూముల్లో జెసిబి లతో తవ్విస్తుండగా, తాము అడ్డుపడ్డామన్నారు. ఈ క్రమంలో అటవీశాఖ అధికారులు మహిళలు అని చూడకుండా, తమ భర్తలను సైతం తమ బూటు కాళ్లతో తన్నుతు వీరాంగం సృష్టించి నానా చిత్రహింసలు పెడుతూ తీవ్రంగా గాయపరిచారన్నారు.

తాము స్పృహ కోల్పోయి కింద పడిపోయినప్పటికీ వదిలిపెట్టకుండా తమ మొహాలపై పిడుగులు గుద్దుతూ కాళ్లతో తన్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా కలిసి అటవీశాఖ అధికారుల కాళ్లపై పడితే కాళ్లతో తన్ని తమను తాళ్లతో బంధించారన్నారు. కొండి శారద, పొదిళ్ల శ్రీను, పొదిల్లా రజితలను తాళ్లతో కట్టేసి అటవీ శాఖ అధికారులు వారి వాహనాల్లో ఎటో తీసుకువెళ్లారని, వారి ఆచూకీ తెలపాలని డిమాండ్ చేశారు. తాము 4న్న ఏళ్లుగా సాగు చేసుకుంటున్నామని చెప్పినప్పటికీ, అటవీ శాఖ అధికారులు కాళ్లతో మమ్మల్ని తన్నుతూ తీవ్రంగా గాయపరిచారన్నారు. గత 4 సంవత్సరాల నుండి రాత్రి సమయాల్లో అటవీ శాఖ అధికారులు తమ ఇండ్లలోకి వచ్చి భూములను సాగు చేస్తే తమపై, చదువుకుంటున్న తమ కొడుకులపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరిస్తూ ఇండ్లలో ఉండనివ్వకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. తమ వద్ద ఓవైపు డబ్బులు తీసుకుంటూనే, తమ కొడుకుల పై కేసులు పెడతామంటూ బెదిరిస్తున్న అటవీ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తాము 4ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను అడ్డుపడుతున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ అధికారులతో తమకు ప్రాణభయం ఉందని, అటవీ శాఖ అధికారుల దాడులు ఆపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటాలి

**- విద్యార్థులు పరీక్షల ద్వారా మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి**



*జూలూరుపాడు, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటాలని వారిలో ఉన్న సృజనాత్మకత ను వెలికితీసేందుకు, ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని, విద్యార్థులు ప్రతిభా పరీక్షలు ద్వారా మానసిక ధైర్యాన్ని పెంచుకుని ఒత్తిడిని తగ్గించుకోవాలని ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి అన్నారు, జూలూరుపాడు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పేపర్‌ను ఏసిపి విష్ణుమూర్తి , సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏసిపి విష్ణుమూర్తి , మాట్లాడుతూ... దేశంలో మొట్ట మొదటి విద్యార్థి సంఘం, స్వాతంత్ర పోరాటంలో భరతమాత విముక్తి కోసం బ్రిటిష్ వారిపై అలుపెరుగని పోరాటం చేసి భారత దేశ స్వతంత్రంలో ప్రముఖ పాత్ర పోషించి, ఎందరిని అత్యున్నత మేధావులుగా తీర్చిదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారమేధ్యేయంగా ఏఐఎస్ఎఫ్ పనిచేస్తుందని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషిని అందరు అభినందించాలని,మండల వ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ టేలెంట్ టెస్టులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఆరబోయిన కృష్ణ ప్రసాద్, హై స్కూల్ హెచ్ఎం లక్ష్మీనరసయ్య, సీనియర్ ఉపాధ్యాయులు రాంశెట్టి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి చాంద్ పాషా, పసుపులేటి పవన్, నాయకులు సందీప్, చింటు, సతీష్, గణేష్ రవి, తదితరులు పాల్గొన్నారు

## అవగాహన రాహిత్యంతో జనక్ ప్రసాద్

# అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి

కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:

ఐఎన్టీయూసీ నాయకుడు జనక్‌ప్రసాద్ అవగాహన రాహిత్యంతో అసత్య ఆరోపనలు చేయడం మానుకోవాలని, ఆయన తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బీఎంఎస్ నాయకుడు లక్ష్మారెడ్డిపై నిరాధార ఆరోపణలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ డిమాండ్ చేశారు. సీఎం పీఎఫ్ నిధులలో రూ. 727 కోట్లను డిహెచ్ఎఫ్ఎల్ (దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలని మాత్రమే మేము కోరుతున్నాము. మొత్తం రూ. 1390 కోట్లను సీఎం పీఎఫ్ డిహెచ్ఎఫ్ఎల్‌లో పెట్టుబడి పెట్టగా, ఆ సంస్థ దివాలా తీసుకోవడంతో రూ. 727 కోట్లు సీఎం పీఎఫ్ ఖాతాకు తిరిగి రాలేదు.ఈ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు జరిపి, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించి, ఆ నిధులను సీఎం పీఎఫ్‌కు తిరిగి జమ చేసేలా చర్యలు తీసుకోవాలని మాత్రమే కొత్త కాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.అయితే, డిహెచ్ఎఫ్ఎల్ సంస్థ యాజమాన్యం, బినామీల గురించి ఎక్కడా ఆరోపించలేదని జనక్ ప్రసాద్ ఇది గమనించాలని అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా అవగాహన రాహిత్యంగా మాట్లాడటం ఆయనకు తగదని బీఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ పేర్కొన్నారు.లక్ష్మారెడ్డి సీఎంపీఎఫ్ బోర్డు సభ్యులుగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆ సంస్థలో జరుగుతున్న అనేక అవకతవకలను వెలికితీసి, ప్రత్యేకంగా డిహెచ్ఎఫ్ఎల్‌కు సంబంధించిన రూ. 727 కోట్ల కుంభకోణాన్ని బయటపెట్టారు. అంతేకాదు దశాబ్దాలుగా కాంగ్రెస్ హయాం లో బొగ్గు గని కార్మికులకు కనీస పెన్షన్ గ్యారంటీ అంటూ లేకుండా పోయింది. లక్ష్మారెడ్డి కృషి చేసి గత సంవత్సరం వేయి రూపాయలు తగ్గకుండా కనీస పెన్షన్‌ను సాధించారు. ఈ విషయాన్ని జనక్ ప్రసాద్ గమనించాలని, అలాగే, సీఎం పీఎఫ్ పెన్షన్ నిధి దీర్ఘకాల సస్టైనబిలిటీ కోసం లక్ష్మారెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న, నిస్వార్థంగా సేవచేస్తున్న లక్ష్మారెడ్డి గురించి మాట్లాడే ముందు నిజాలు తెలుసుకోవడం జనక్ ప్రసాద్ బాధ్యత అన్నారు. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి ఇంతవరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. కార్మికుల కోసం ఏం చేశారు? 35,000 కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం నుంచి వసూలు చేయించడంలో ఈ వైఫల్యం ఐఎన్టీయూసీ ది అని,ముందుగా రాష్ట్ర ప్రభుత్వ కబంధహస్తాల నుండి సింగరేణిని కాపాడే పని చేయాలని జనక్ ప్రసాద్ హితవు పలుకుతున్నాము.

# హత్యకు కారణమేంటో..!?

**రాజకీయ కక్షనా..**

**భూ తగాధానా..!?**

**సర్వత్రా చర్చనీయాంశమైన**

**లింగమూర్తి మర్డర్**

**పోలీసుల అదుపులో**

**ముగ్గురు నిందితులు..?**

**పరారీలో ఉన్న ఇద్దరి కోసం**

**పోలీసుల గాలింపు**

*భూపాలపల్లి క్రైమ్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన తాజా మాజీ కౌన్సిలర్ భర్త హత్య అనేక అనుమానాలకు తావిస్తోంది. అతని హత్య రాజకీయ కక్షల లేక భూతగదాల కారణమా అనే చర్చ జోరుగా సాగుతోంది. మొత్తంగా హత్యకు కారకులైన ముగ్గురి వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. హత్యలో భాగమైన మరో ఇద్దరూ ఆచూకీ కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు



చర్యలు చేపడుతున్నట్లు తెలిసింది. రాజలింగమూర్తి జిల్లా కేంద్రం నడిబొడ్డున హత్యకు గురి కావడం సంచలనంగా మారింది. తన భర్త హత్య వెనుక బీఆర్ఎస్ నాయకుల ప్రమేయమన్నట్లు హతుని భార్య సరళ ఆరోపిస్తున్నారు. దరిమిలా ఇప్పుడీ ఘటన రాజకీయంగానూ ప్రకంపనలు రేపుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి**

గాంధీ భవన్ లో గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి రాజలింగమూర్తి హత్యకు దారి తీసిన పరిస్థితులపై, పరిణామాలపై సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగానే ఇంటలిజెన్స్ వర్గాల నుంచి సమాచార సేకరణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ హత్యపై గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. గాంధీ భవన్ లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాజలింగమూర్తి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, కోర్టుల్లో కేసులు వేస్తే న్యాయపరంగా కొట్లాడాలేగాని, చంపేస్తారా? అని ప్రశ్నించారు. అంతేకాదు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి రాజలింగమూర్తిని చంపించినట్లు మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారని ఆయన అన్నారు. హత్యతో సంబంధం లేదన్నా మాజీ ఎమ్మెల్యే.. రాజలింగమూర్తి హత్యతో తనకెటు వంటి సంబంధం లేదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. ఈ హత్యను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, రాజలింగమూర్తి హత్యపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఘటనపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు బాధాకరమని, హత్య కేసును ప్రభావితం చేసే యోచన కనిపిస్తోందని వెంకట రమణారెడ్డి అన్నారు. స్థానిక పోలీసు అధికారులకు ఈ హత్యపై వాస్తవాలు తెలుసని, హతుడు లిటిగేంట్ వ్యక్తిగా గండ్ర వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు.

**సిబిసిఐ డితో విచారణ జరిపించాలి..**

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.. భూపాలపల్లి హత్య కేసు విచారణ సిబిసిఐడికి అప్పగించాలని ఇంతటివారైనా వదిలిపెట్టేది లేదని రాజా దీనిపై సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పేర్కొన్నారు.

## మీసేవ కేంద్రాలల్లో రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటాం

**ఈడీఎం శ్రీకాంత్**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



మీ సేవా కేంద్రాల సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. గురువారం మొగుల్లపల్లి, చిట్యాల మండల కేంద్రాలలో మీ సేవ కేంద్రాలని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మిర్వహకులను ఆదేశించారు.

## లైబ్రరీ సైన్స్ విభాగంలో జాతీయసదస్సు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయం, లైబ్రరీసైన్సు విభాగ అధ్వర్యంలో ఒకరోజు జాతీయ సదస్సు వన్‌నేషన్ వన్ సబ్స్క్రిప్షన్ అనే అంశంపై ఈనెల 21వ తేదిన సెనెట్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయ మెంబెర్ ఇంచార్జ్ ఆచార్య సి.జే.శ్రీలత, లైబ్రరీ సైన్సు విభాగ అధిపతి డాక్టర్ బి. రాధికరాణి సంయుక్తంగా తెలిపారు. 21వ తేది ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, కీలక ఉపన్యాస కర్తగా ఇంఫ్లిబినేట్ సంచాలకులు ఆచార్య దేవిక పి.మదల్లి వ్యవహరిస్తారని, గౌరవ అతిథులుగా డీన్ ఆచార్య టి.మనోహర్, ఆచార్య జి.హనుమంత్, ఆచార్య పి.అమరావేణి, ఆచార్య జి.సమ్మయ్య, ఆచార్య ఎం. శ్రీనివాస్ వ్యవహరిస్తారని, అదేవిధంగా సాయంత్రం జరుగు ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, గౌరవ అతిథులుగా ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, క్యాంపస్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.మమత వ్యవహరిస్తారని వారు వెల్లడించారు.

## మణుగూరు 14టైర్స్ టిప్పర్‌లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :*

మణుగూరు జైసింగరేణి 14టైర్స్ టిప్పర్‌లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా దుగ్గెంపూడి ఈశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తటవర్తి నాగభూషనం, కోశాధికారిగా తేపర్ల శాంతకుమార్, ఉపాధ్యక్షులుగా పితాని సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా చిమ్ముల రమేష్, ఆర్గనైజేషన్ కార్యదర్శిగా షేక్ అబ్దుల్‌హకీమ్, కమిటీ మెంబర్లుగా వంకా మల్లేష్, చప్పిడి వెంకటరమణ, బొడ్డు నరేష్‌లతో పాటు మరికొంతమంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. సక్రమంగా బాధ్యతలు నిర్వహిస్తూ టిప్పర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ కోసం కష్టపడి పనిచేస్తామని, తమకు ఈ అవకాశం కల్పించిన ఓనర్లకు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పినపాక నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు సూరపరెడ్డి తరుణ్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శివసైదులు, మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పోలమూరి రాజు, తదితరులున్నారు.

## ఈపీ ఆపరేటర్లందరికీ ప్రమోషన్లు ఇవ్వాలి

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :*

సింగరేణి సంస్థ యాజమాన్యం ఇటీవల ఈపీ ఆపరేటర్లకు డీగ్రేడ్ టెస్టులు నిర్వహించిందని అందులో కొందరు ఆపరేటర్లను డీగ్రేడ్ టెస్ట్ ఫెయిల్ చేసిందని వెంటనే గ్రేడ్ టెస్ట్ ఫెయిల్ చేసిన ఆపరేటర్లందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలిచిన తర్వాత మణుగూరు ఏరియాలో 100ఈపీ ఆపరేటర్ పోస్టులు అవసరమని యాజమాన్యాన్ని ఒప్పించి ఆపరేటర్ పోస్టులను భర్తీచేయించామన్నారు. అందులో మొదటి గ్రూపు ట్రెనింగ్ పూర్తిచేసుకొని డీగ్రేడు ప్రమోషన్‌కు సిద్ధంగా ఉన్నారని, ఈ క్రమంలో గ్రేడ్ టెస్ట్‌లకు వెళ్లిన ఈపీ ఆపరేటర్లకు లేనిపోని కొర్రీలు పెట్టి కొందరిని ఫెయిల్ చేసిందన్నారు. అందరినీ పాస్ చేసి ప్రమోషన్లు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎవీ.రామనర్సయ్య, మేకల ఈశ్వరరావు, జి.పుల్లారావు, నాగరాజు, సురేందర్, గంగాధర్‌రావు, సురేంద్రరావు, కుమారస్వామి పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్(పీపీ)ని కలిసిన ఏఐటీయూసీ నేతలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :*



సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లును కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి కమిటీ కార్యదర్శి వై.రాంగోపాల్ ఆధ్వర్యంలో కలిసినట్లు గురువారం తెలిపారు. ఇటీవల నూతన డైరెక్టర్‌గా కొప్పుల వెంకటేశ్వర్లు పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్‌ప్రెసిడెంట్ ఎవీ.రామనర్సయ్య, మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు, ఆదెర్ల సురేందర్, డి.సురేందర్‌రావు, రాజశేఖర్, కుమారస్వామి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాపోటీలలో ఆర్ట్స్‌కళాశాల విద్యార్థుల వినతి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*



హనుమకొండ నెహ్రు యువత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడల పోటీలు ఈనెల 17,18 తేదిలలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన క్రీడా పోటీలలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు కబడ్డీ మొదటిస్థానం, బ్యాడ్మింటన్ మొదటి స్థానం, 100 మీటర్లు పరుగు పందెం మొదటి స్థానం, సాధించినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు క్రీడారంగా జాతీయ, రాష్ట్రస్థాయిలో అనేక బహుమతులను గెలుచుకుంటున్నారని, విద్యతోపాటు క్రీడలను కూడా సమాంతరంగా ప్రోత్సహిస్తున్నట్లు ఆమె తెలిపారు. క్రీడలలో రాణించాలంటే నిత్యం తర్ఫీదు అవసరం అన్నారు. ఇందుకు కావలసిన ఏర్పాట్లని క్రీడావిభాగం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, కళాశాల క్రీడ విభాగం అధ్యాపకుడు డాక్టర్ భాస్కర్, డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కేయూ దూరవిద్య పీజీ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం పోస్ట్ గ్రాడ్యుయేషన్( పీజీ) పరీక్షలు గురువారం నుండి ప్రారంభమైనాయి. ఆర్ట్స్ కళాశాల పరీక్షాకేంద్రంలో నిర్వహించబడుతున్న పరీక్షల నిర్వహణ విధానాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్, డాక్టర్ పద్మజ, దూరవిద్య కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ సురేష్ లాల్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు.






# ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట కొనసాగించాలి

## మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట నిఘా కొనసాగాలని మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్ తెలిపారు. గురువారం మహాదేవ పూర్ మండలంలోని బొమ్మాపూర్, ఎల్కేశ్వరం, అన్నారం, పలుగుల, పూసుకు పల్లి, ముద్దుల పల్లి లలో ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 24/7 ఇసుక కోసం ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ సేవల ద్వారా ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా ఇసుక లభించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. రీచ్‌లలో ఇసుక తీయు కార్యకలాపాలను సమీక్షించడంతో పాటు, ప్రతి రోజు ఎన్ని టన్నుల ఇసుక తీస్తున్నారని, రవాణా జరుగుతుందని టీఎస్ ఎండిసి, మైనింగ్ అధికారు లను అడిగి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 24/7 ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఇసుక కొరత లేకుండా బుకింగ్ చేయడానికి అవకాశం కల్పించామని తెలిపారు. ఆయా ఏరియాల్లో ఇసుక స్టాకు, గోదావరిలో ఇసుక తీయు విధానాన్ని పరిశీలించారు. స్టాకు పాయింట్, రీచ్ లకు వచ్చు వాహనాలు, లోడింగ్ తో వెళ్ళు మార్గాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయడానికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్,



సోలార్ యూనిట్లు ఏర్పాటు ద్వారా విద్యుత్తు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. రోజు వారీ ఎంత ఇసుక రవాణా జరుగుతుందనే వివరాలు అడిగి తెలుసుకున్న కార్యదర్శి 8 నుండి 10 వేల మెట్రిక్ టన్నులకు పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనాలు నిలుపుదల చేయడం వల్ల రైతులకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని రవాణాను నియంత్రణ చేసేందుకు ఇసుక స్టాక్ ఏర్పాటుకు అలాగే వాహనాలు నిపుదలకు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇసుక కొరత రాకుండా రాష్ట్రవ్యాప్తంగా నూతన ఇసుక రీచ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇసుక కొరత రాకుండా స్టాక్ నిల్వలు పెంచి ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గోదావరి నుండి ఇసుక తీయటానికి యంత్రాలను పెంచాలని ఆయన సూచించారు. ఇసుక రవాణాకు నిర్దేశించిన అదనంగా 3 గంటలు కేటాయిస్తామని నిర్దేశించిన లక్ష్యం మేర ఇసుక రవాణ చేయాలని ఆయన ఆదేశించారు. నిర్దేశించిన స్టాకు ప్రకారం ఇసుక త ర లి ం చే ం ద ు క ు వాహనాలకు అనుమతి ఇవ్వాలని తెలిపారు. కాంట్రాక్టరుకు కమిషన్ చెల్లింపు లు క్రమం తప్పకుండా చెల్లిస్తామని ఇసుక తీయుటకు అదనపు యంత్రాలు ఏర్పాటు చేయాలని, ఇసుక నిల్వలు పెంచాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. లారీలు కాంటా వేసేందుకు అదనపు వేయింగ్ మిషన్ ఏర్పాటు చేయాల్సి ఉన్నదని, ప్రత్యామ్న యంగా ప్రయివేటు వేయింగ్ మిషన్ ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇసుక రవాణా, లభ్యతపై కఠినమైన నిఘాతో అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. వాహనాలు రద్దీ నియంత్రణకు, నిలిపి ఉంచకుండా వాహనాలు నియంత్రణ చేసేందుకు ఆన్లైన్ బుకింగ్ ప్రకారం. క్రమపద్ధతిలో వాహనాలు రీచ్ కు వచ్చే విధముగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెకింగ్ పాయింట్ ఏర్పాటు ద్వారా నిశిత పరిశీలన జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజి ఎంఐడిసి విసి అండ్ ఎండి సుశీల్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, టీఎస్ఎం ఐడిసి పిఒ రంగారెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రత్యేక చర్యలు

## - కొత్తగూడెం ఎస్ఈ మహేందర్

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:

విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతున్న క్రమంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యచరణ చర్యలు చేపట్టామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్, సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో ఈ నెలలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 283.7 మెగావాట్లు 10.02.2025 రోజున 5.623 మిలియన్ యూనిట్లు నమోదు అయ్యిందని, రాబోయే మూడు నెలల్లో కూడా గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అంచనాల ప్రకారం గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ముందస్తుగా లోడ్ పెరిగే ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి కొత్తగా ట్రాన్స్ఫార్మర్లు 120 ఏర్పాటు చేశామని, అలాగే 50 ట్రాన్స్ఫార్మర్ల సామర్థం కూడా పెంచామని, 33/11 కెవి సబ్ స్టేషన్‌లలో కొత్తగా 5 పవర్ ట్రాన్స్ఫార్మర్లను నెలకొల్పామని, 4 పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థం కూడా పెంచామని వివరించారు. విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైను(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కొత్తగా 2 ఇంటర్ లింకింగ్ లైన్లును ఏర్పాటు చేశామని చెప్పారు. అవసరం మేరకు కొత్త ఫీడర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పూర్తిగా వేసవికి సన్నద్ధం అయ్యామని ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. ముందస్తుగా వేసవి కార్యచరణ సిద్ధం చేసుకోవడం వలన ఇదంతా సాధ్యమైందని తెలిపారు.

# ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ ఈ ఈ

చంద్రుగొండ ప్రభాత వార్త



చంద్రుగొండ లోనే గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం ఐటీడీఏ ఈ ఈ చంద్రశేఖర్ సందర్శించినారు పాఠశాలలోని పై అంతస్తులోని మూడు గదులలో పై పెచ్చులు ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంది ఇటీవల ఐటీడీఏ పీవో రాహుల్ పాఠశాలను సందర్శించారు పాఠశాలలోని గదుల్లాలో పై పెచ్చులు పడుతున్నాయని వర్షాకాలంలో ఇబ్బందికరంగా ఉందని పాఠశాల ప్రత్యేక అధికారి సునీత తెలిపారు పి వో ఆదేశాల మేరకు ఈ ఈ చంద్రశేఖర్ డి ఈ బాపనయ్య ఏ ఈ సుబ్బరాజులు పాఠశాలను సందర్శించినారు ఈ సందర్భంగా ఈ ఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతిపాదనలు తయారుచేసి పిఓపి తెలియజేస్తామన్నారు నిధులు మంజూరు కాగానే పాఠశాల మరమ్మత్తు పనులు చేపడతామన్నారు పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాఠశాల ప్రత్యేక అధికారి సునీత ఈఈ చంద్రశేఖర్ కు తెలియజేశారు

# ఎమ్మెల్యేను కలిసిన రవితేజ

ములకలపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

శాసనసభ్యులు జారె ఆదినారాయణను గురువారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుంపుల రవితేజ కలిశారు. హైదరాబాద్‌లోని మూడు రోజుల జరిగిన శిక్షణ శిబిరాలలో రవితేజ పాల్గొన్నారు. శిక్షణ శిబిరాలు ముగిసిన నేపథ్యంలో జారెను కలుసుకున్న ఆయన పలు అంశాలపై మాట్లాడారు. అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలని జారె అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన విభాగం కీలకంగా పనిచేయాలన్నారు.

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం..

## జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో గురువారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ తో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి



అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్అండ్‌బి ఈఈ లు కొత్తగూడెం, భద్రాచలం వెంకటేశ్వర్లు, లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వెంకటరమణ, ఎం వి ఐ వెంకట పుల్లయ్య, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, డి ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్ , నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి లింగయ్యకు ఘన సత్కారం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని తెలుగు విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ మామిడి లింగయ్య కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగము అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా కళాశాల విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మామిడి లింగయ్యను కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్ ,అధ్యాపకులు కర్ణాకర్. ఫిరోజ్,



సదాశివ్, శ్రీధర్, సుచరిత, వరహా ఫాతిమా, రమాదేవి, జ్యోత్స్న, చందూలాల్, సంజీవ్, అంజన్ రావు, ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ తెలుగు విభాగం అధ్యక్షునిగా నియమించడానికి విశ్వవిద్యాలయం అధికారులు చూపెట్టిన విధానం ప్రశంసనీయమైందని, తన ఎదుగుదలను చాలామంది అడ్డుకున్నప్పటికీ, చివరికి న్యాయం గెలిచిందన్నారు. సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుబేదారి పరిధిలో జరిగే ఆటో డ్రైవర్ల హత్యలకు బాధ్యులు ఎవరు?

## మొన్న అదాలత్ జంక్షన్ , నిన్న హంటర్ రోడ్డు లో జరిగిన హత్యలు

## భయభ్రాంతులకు గురవుతున్న నగరవాసులు

## నగరంలో విచ్చలవిడిగా డ్రగ్స్ ,గంజాయి సరఫరా

## నగరంలో శాంతి భద్రతల పై ఫోకస్ ఏది !

## నిద్రమత్తులో పెట్రోలింగ్ వ్యవస్థ ,...

## రోజురోజుకు పెరుగుతున్న హత్యలు.

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ సుబేదారి పరిధిలోని అదాల జంక్షన్ హంటర్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో రౌడీ మూకలు పేట్రేగిపోతున్నారు రోజురోజుకు హత్యలు పెరిగిపోతూ రౌడీలు రాజ్యమేలుతున్నారు మొన్న అదాలత్ జంక్షన్లో ఇద్దరు ఆటో డ్రైవర్ల మధ్య జరిగిన గొడవలు ఒక ఆటో డ్రైవర్ కత్తితో దాడి చేసి





అందరూ చూస్తుండగా హతమార్చాడు ఈ సంఘటన సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధికి జిల్లా కోర్టుకు కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ భయం అనేది లేకుండా అందరూ చూస్తుండగా వ్యక్తిని కత్తితో పొడిచి చంపాడు ఈ ఘటన మరువక ముందే నిన్న హంటర్ రోడ్ లో మరో ఆటో డ్రైవర్ హత్య మిస్టరీగా మారింది ఈ ఘటన హత్య ఆత్మహత్య అనేది పోలీస్ విచారణలో తేలాల్సి ఉంది ఈ మధ్యకాలంలో హంటర్ రోడ్ న్యూ శాంపేట సుబేదారి పరిధిలో డ్రగ్స్ గంజాయి సరఫరా విచ్చలవిడిగా పెరిగిపోయి ఈ హత్యలకు కారణంగా మారుతుందని నగరవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు ఇప్పటికైనా హనుమకొండలో శాంతిభద్రతలపై పోలీసులు ఫోకస్ చేసి పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టపరిచి నగరాన్ని ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని నగరవాసులు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## టియుఎఫ్ జిల్లా కోకన్వీనర్ పాడిశెట్టి గణేష్.

*శాయంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన మలిదశ ఉద్యమకారులకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని, తెలంగాణ ఉద్యమకారుల సంఘ వరంగల్ జిల్లా కోకన్వీనర్ పాడిశెట్టి గణేష్ అన్నారు. శాయంపేట మండల కేంద్ర టియుఎఫ్ మండల అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి రవీందర్ సమక్షంలో కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 గజాలు ఇంటి స్థలం, ప్రతినెల 25 వేల గౌరవ వేతనం అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డులో డిమాండ్లతో కూడిన విషయాలను పంపించారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు బలిజ నరసింహరాములు, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ రెడ్డి,టియుఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు పల్లెబోయిన సారయ్య, గిద్దమారి సురేష్, టియుఎఫ్ యూత్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల శివ, ఎండి రఫీ, ఎండి రాజమహమ్మద్, నరహరిశెట్టి రామకృష్ణ, గజ్జి శంకర్, కానుగుల నాగరాజు, చిట్టే రమేష్,బాసాని సాంబమూర్తి, డేవిడ్ రాజ్, నమతా బాజీ అశోక్, అడప ప్రభాకర్, చిందం ప్రభాకర్, రంగు మహేందర్, తుమ్మ ప్రభాకర్ పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన రేణుకుంట్ల సదయ్య.

*శాయంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*

శాయంపేట మండల కేంద్రానికి చెందిన మారపల్లి చిరంజీవిస్వరూప కుమార్తె అశ్వ ప్రియ నూతన వస్త్ర పుష్ప అలంకరణ వేడుకలో గురువారం




పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల ణికుంట్ల సదయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ వేడుకలో సదయ్యతో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, కొమ్ముల నాని, కొమ్ముల సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సదానందం, దైనంపల్లి పాపయ్య పాల్గొన్నారు.

# ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో అప్పీల్ మేళ

## సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి సజ్జనార్ ఆదేశాలతో

## ౯౦ అప్పీళ్ళు కన్సిడర్ చేసిన రీజినల్ మేనేజర్

*ఫిబ్రవరి 20, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఇటీవల తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సజ్జనార్, ఐపిఎస్ ఆర్టీసీలో పెండింగ్ లో ఉన్న అప్పీళ్లను పరిశీలించమని తెలంగాణ లోని ఆర్టీసీ అధికారులందరికీ ఒక సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. ఆ సర్క్యులర్ ఆదేశానుసారం వరంగల్ రీజినల్ మేనేజర్ డీ. విజయభాను తేదీ 18.02.2025 నాడు రీజియన్ లోని 09 డిపోలలో పనిచేస్తూ వివిద కారణాలతో వారివారి విధులనుంచి



తొలగించబడిన ఆర్. టి. సి ఉద్యోగులకు సంబందించిన అప్పీళ్లను పరిశీలించి వారిని మరలా విదులకు తిరిగి తీసుకొనుటకు వారి కుటుంబ సభ్యులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. వారికి మంచి ప్రవర్తనతో మెలగాలని, చెడు అలవాట్లు మానుకోవాలని, అలాగే విధులు నిర్వహించేటప్పుడు కుటుంబ సభ్యులు కూడా ఉద్యోగికి ఎటువంటి ఇబ్బంది పెట్టవద్దని, ఎటువంటి ఒత్తిడి కి గురిచేయవద్దని ఉద్యోగికి చెడు అలవాట్లు మద్యం, గుట్కా తదితరు అలవాట్లు ఉంటే కుటుంబ సభ్యులు మానిపించాలని హితబోధ చేశారు. అనంతరం అప్పీళ్ళలో ఉన్న 90 శాతం మంది ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలుస్తూ ఉత్తర్వులు జారీచేయడం జరిగినది. రీజనల్ మేనేజర్ వద్ద పెండింగ్ లో ఉన్న తొమ్మిది మందిలో మొత్తం 4 డ్రైవర్లకు మరియు 4 కండక్టర్లకు పునర్నియామక పత్రాలను అందజేయడం జరిగినది. రీజినల్ మేనేజర్ పునర్నిమాక పత్రాలు అందజేయడంతో ఉద్యోగులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేసి ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వి సజ్జనార్ కి రీజినల్ మేనేజర్ డి విజయభాను కి మేము రుణపడి ఉంటామని అన్నారు. ఉద్యోగులు తమ విధులను మరింత జాగ్రత్తగా నిర్వర్తించి ఆర్టీసీకి మంచి పేరు తీసుకొస్తామని రీజనల్ మేనేజర్ కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా జి.మాధవ రావు డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) వరంగల్, కేశరాజు భానుకిరణ్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) వరంగల్, మరియు శ్రీమతి పి. అర్పిత పర్సనల్ ఆఫీసర్, వరంగల్ గార్లు పాల్గొన్నారు.






# ఎ లా పూర్ ప్రజల నిరసన

*హసన్ పర్తి, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త.*

ఏళ్ల తరబడి గ్రామ ప్రజలు ఉపయోగించుకుంటున్న అంగడి భూమిని కాపాడాలి కోరుతూ ఎల్లాపూర్ గ్రామ ప్రజలు గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టినారు. సుమారు 1972 సంవత్సరం నుంచి గ్రామ కంఠంగా ఉన్న అంగడి భూమిని కొంతమంది ఈ మధ్య కాలంలో



పట్టాలు చేసుకొని,గ్రామ ప్రజలను తీవ్రంగా ఆవేదనకు గురి చేస్తున్నారని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. 2019 సంవత్సరంలో అప్పటి తహసీల్దార్ బండి నాగేశ్వర్రావు అంగడి భూమికి పట్టపాస్ బుక్ అక్రమం గా జారి చేసినట్లు వారు తెలిపారు.అదెక్రమంలో ఇప్పుడు న్న తహసిల్దార్ చల్ల ప్రసాద్ అక్రమం గా అంగడి భూమిలో కొంత భూమిని నాల మార్పిడి చేయడంతో సమస్య తీవ్రం రూపం దాల్చి,గ్రామ ప్రజల్లో ఆగ్రహంను కలిగించిందిన కమిటి సభ్యులు తెలిపారు. కావున ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని వారు కొరకు.అదేవిధంగా తహసిల్దార్ ను విధులనుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం అక్రమంగా అంగడి భూమిలో పాడిన రాళ్లను గ్రామ ప్రజలు తొలగించారు.

# నందనములో మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన.

## మెగా హార్వెస్టర్ డే వేడుకల్లో పాల్గొన్న అధికారులు

## రైతులు. అడ్వాంటా సీడ్స్ తోనే అధిక దిగుబడి సాధ్యం

*ఐనవోలు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*

అడ్వాంటా సీడ్స్ తోనే అధిక దిగుబడి పొందవచ్చని కంపెనీ ప్రతినిధులు ట్రసం బి. ప్రవీణ్ గౌడ్ లీడీవీ చింతం వినయ్ తెలిపారు. గురువారం ఐనవోలు మండలంలోని నందనం గ్రామంలో తొగారు పరుశరాములు చేనులో అడ్వాంటా సీడ్స్ వారి శితిది 741 మొక్కజొన్న చేనులో మెగా హార్వెస్ట్ డే క్షేత్ర స్థాయి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు ముందుగా ఒక గుంటలో వచ్చే దిగుబడిని కంకులు పట్టించి ప్రత్యక్షంగా రైతులకు చూపించారు. ఈ హార్వెస్ట్ డే లో కంపెనీ ప్రతినిధులు ఒక ఎకరానికి 41.5 క్వింటాళ్ల దిగుబడిని చూపించడం జరిగింది. రైతు తొగారు పరుశరాములు మాట్లాడుతూ ఈ మొక్కజొన్న అధిక వర్షాలకు దెబ్బతినకుండా చేను ఎత్తు తక్కువ పెరిగి కిందపడకుండా ఉంటుందని తెలిపారు. గింజ నారంజ రంగులో ఉండి మార్కెట్ లో మిగతా రకాలతో పోల్చుకుంటే రేటు ఎక్కువ ఉంటుందన్నారు. బెండు సన్నంగా ఉండి చేను మొత్తం కంకులు ఒకే తీరు వచ్చి, ఎకరానికి 41.5 క్వింటాల దిగుబడి రావడం సంతోషంగా వుందని రైతు హర్షం వ్యక్తం చేశారు. ఈ యసంగి వర్షాకాలం శితిది 741 హైబ్రిడ్ మొక్కజొన్న రైతులు వేసుకోవాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వాంటా సీడ్స్ కంపెనీ ట్రసం బి. ప్రవీణ్ గౌడ్ లీడీవీ చింతం వినయ్ 450 మంది పైగా రైతులు పాల్గొన్నారు.



# ఛలో హైదరాబాద్ తరలివెళ్లిన న్యూడెమోక్రసీ నాయకులు

సి.పి.ఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 20*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి నకిరేకల్ పట్టణం నుండి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు తరలివెళ్లారు ఈసందర్భంగా సీ.పీ.ఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అ ఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి లు మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి పంటకు క్వింటాకు ఇరవై ఐదు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులతో సహా రైతులందరికి రైతుభరోసా, రైతు రుణమాఫీ పథకాలను రైతాంగానికి సకాలంలో అందించాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు ఇచ్చిన హామీ ప్రకారం పెంచి ఇవ్వాలన్నారు. గృహ లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతినెల ఇరవై ఐదు వందలు ఇవ్వాలన్నారు. ఆటో కార్మికులకు సం,, రానికి పదియెను వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు తులం బంగారం అందించాలన్నారు.రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు గుర్తించి నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని, అప్పటి వరకు నిరుద్యోగులకు భృతి చెల్లించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులను అర్హులైన వారికి ఇవ్వాలని, ఆర్.టి.సి ని ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ, లేబర్ చట్టాలను తెలంగాణలో తిరస్కరించాలని, డ్రగ్స్,మద్యం మాఫియాను అరికట్టాలని, బూటకపు ఎన్ కౌంటర్లను నిలిపివేయాలని, కుట్రకేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బొమ్మిడి నగేష్, గజ్జి రవి, బి.వి చారి, మామిడోజు వెంకటేశ్వర్లు, అంబటి నర్సయ్య, బీరెడ్డి సత్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,సిలువేరు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా థార్ గ్యాంగ్ ప్రధాన నిందితుని అరెస్టు

## థార్ గ్యాంగ్ లీడర్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ అరెస్ట్

## 100శాతం రికవరీ చేసిన నల్గొండ జిల్లా పోలీస్

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 20*




దేశ వ్యాప్తంగా పలు దొంగతనాల కేసులలో నిందితునిగా ఉన్న ప్రదాన నిందితుడు అరెస్టు, మరో ముగ్గురు పరారీ.ప్రధాన నిందితుడు మహమ్మద్ అష్రఫ్ ఖాన్ పై దేశవ్యాప్తంగా పలు దొంగతనాల కేసులు ఉండగా పోలీసులు ఎంతో చాకచక్యంతో అరెస్టు చేశారు.నిందితుడు అష్రఫ్ వద్ద నుండి 25 లక్షల నగదు మరియు కారు నంబర్ ఎంపి09డియు9680 గల కారును స్వాధీనం చేసుకున్నారు. (మొత్తం విలువ రూ. 35,00000/).గత కొద్ది రోజుల క్రితం నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రయివేట్ ట్రావెల్ బస్ లో నుంచి 25 లక్షల రూపాయలు దొంగలించి పారిపోయిన ధార్ గ్యాంగ్ చెందిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ నునల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అరెస్టు చేయడం జరిగింది. ఈ నెల 9న చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే శ్యామ్ సర్దార్ ట్రావెలింగ్ బస్సులో ప్రయాణిస్తున్న నెల్లూరుకు చెందిన బోయిన వెంకటేశ్వర్లు హైదరాబాద్ లోని మోరీ టెక్ సంస్థ యజమాని దామోదర్ రెడ్డి కు సంబంధించి వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన 25 లక్షల రూపాయలను హైదరాబాద్ తీసుకెళ్తున్నాడు,ఇట్టి బస్ నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పూజిత హోటల్ వద్ద ఉదయం 9 గంటలకి అల్పాహారాం కొరకు ఆపగా, కిందికి దిగి మూత్ర విసర్జన చేసి వచ్చేవరకు తన బ్యాగులో ఉన్న 25 లక్షల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ నార్కట్ పల్లి నాగరాజు ఆధ్వర్యంలో నాలుగు బృందాలు సిసియస్ నల్గొండ రెండు బృందాలను ఏర్పాటు చేసి పూజిత హోటల్ నందు సీసీ కెమెరాలు పరిశీలించగా ఒక మారుతి సుజుకి ఫ్రాంక్స్ వెహికల్ లో నలుగురు వ్యక్తులు వచ్చి ఒక వ్యక్తి బస్సులోకి ఎక్కి బ్యాగును తీసుకొని కిందికి వచ్చి కారులో హైదరాబాదు వైపు వెళ్తున్నట్టుగా గుర్తించడం జరిగింది.ఈ సీసీ కెమెరాలు ఆధారంగా నలుగురు వ్యక్తుల ఫోటో లని గుర్తించి అన్ని క్రైమ్ టీంలకు పంపగా పాత నేరస్థుల ఫోటోలతో సరి పోల్చగా వీరు మద్యేప్రదేశ్ చెందిన థార్ గ్యాంగ్ గా సిసిఎస్ పోలీస్‌లు గుర్తించి,సిసియస్ సీఐ జితేందర్ రెడ్డి యస్.ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి, సత్యనారాయణలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మధ్యప్రదేశ్ లోని థార్ జిల్లాలో మనవార్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక ప్రధాన నిందితుని పట్టుబడి చేసి ఇతని వద్ద నుండి 25 లక్షలు రూపాయలు,ఒక కారు,స్వాధీనం చేసుకొని అక్కడి కోర్టులో ప్రొడ్యూస్ చేసి గురువారం నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా.. నిందితుల వివరాలు.. 1.మహమ్మద్ అస్రఫ్ ఖాన్ ముల్తాని షేక్ తండ్రి హాజీ రోషన్ ఖాన్, వయస్సు 42 సంవత్సరాలు, కులం ముస్లిం, వృత్తి వ్యవసాయం/కూలీ, నివాసం రాళ్లమండల్ బీ/ఓ కేద్వా జాగీర్, మన్వర్ తాలూకా, బార్ డిస్ట్రిక్ట్, మధ్యప్రదేశ్ రాష్ట్రం. 2 లైబ్ ఖాన్ తండ్రి సిరాజ్ (పరారీలో) 3.అక్రమ్ ఖాన్ తండ్రి జుమ్మ (పరారీలో) 4.మహబుబ్ ఖాన్ తండ్రి శంశేరు (పరారీలో) పైన తెల్పిన నిందితులు విలాసాలకు అలవాటు పడి అక్రమ మార్గం లో డబ్బులు సంపా దించాలని దొంగతనాలు చేయడం మొదలు పెట్టి ఇలా స్వంత రాష్టం లో అనేక దొంగతనాల చేసి జైలుకు వెళ్లడం జరిగింది. స్వంత రాష్ట్రంలో దొంగతనాలు చేస్తూ పోలీసులు ప్రతిసారి పట్టుబడి చేసి జైల్ కు పంపుతుండటం తో అక్కడ కాకుండా వేరే రాష్ట్రాలలో దొంగతనాలు చేస్తే పోలీసులు పట్టుకోలేరు అని నిర్ణయించు కున్నారు. ఇట్టి దొంగతనాలలో భాగంగా హైవే రోడ్ల వెంబటి ప్రయాణిస్తూ రోడ్డు పక్కన ఉండే పెద్ద పెద్ద హోటల్స్ దగ్గర ఆగి అక్కడికి వచ్చే ట్రావెల్స్ బస్ లను గమనిస్తూ బస్ లోని ప్రయాణికులు టిఫిన్ చేయడానికి బస్ దిగగానే బస్సులోకి వెక్కి తనికి చేసి దొంగతనలు చేస్తారు.నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో హైవే పక్కన ఉన్న పూజిత హోటల్ వద్దకు ఉదయం 9.00 గంటల సమయం లో ప్రైవేట్ ట్రావెల్ బస్ రాగా అట్టి బస్ లోని ప్రయాణికులు తమ లగేజ్ ను బస్ లోనే ఉంచి టిఫిన్ కోసం బస్ దిగడం గమనించి,బస్ లో ఉన్న బ్యాగ్ లను తనిఖీ చేయగా అందులో డబ్బులు ఉండడం గమనించి వెంటనే అట్టి బ్యాగ్ లోని డబ్బును వీరి బ్యాగ్ లో వేసుకొని దిగి కారులో హైద్రాబాద్ మీదిగా మధ్య ప్రదేశ్ లో వారి స్వగ్రామాని వెళ్ళగా ప్రత్యేక బృందాల ద్వారా అక్కడికి వెళ్లి అక్కడి పోలీస్ అధికారుల సహకారంతో పట్టుబడి చేసి 25 లక్షలు రూపాయలు,ఒక కారు,స్వాధీనం చేసుకొని నేడు వారిని అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరచడం జరిగింది. గతంలో నిందితుడు అష్రఫ్ పై పూణే (మహారాష్ట్ర) మరియు ఇండోర్ జిల్లాలోని సిరోల్ పోలీస్ స్టేషన్‌లో దొంగతనానికి సంబంధించిన నేరాలు మరియు మనవార్ పోలీస్ స్టేషన్‌లో దాడికి సంబంధించిన నేరాలు నమోదయ్యాయి.సుళ్ళూరు పేట,నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కేసులు నమోదు అయ్యాయి.ఇంకా పరారి లో ఉన్న ముగ్గురు నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో కేసును ఛేదించిన సి.సి.యస్ సిఐ జితేందర్ రెడ్డి,నార్కట్ పల్లి సిఐ కె.నాగరాజు,యస్.ఐలు డి.క్రాంతి కుమార్, వెంకట్ రెడ్డి,సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి,రబ్బాని,పుష్పగిరి,కానిస్టేబుల్ సత్యనారాయణలను జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అభినందిచి రివార్డ్ ప్రకటించారు.

# ఎంజీయూ పీజీ రెండవ సెమిస్టర్ ఆల్మోనాయాక్ విడుదల

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 20*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పీజీ రెండవ సెమిస్టర్ ఆల్మోనాక్ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.మార్చ్ 13,2025న తరగతులను ప్రారంభించి ఆగస్టు 6, 2025 నుండి పరీక్షలు నిర్వహించనున్నారు.

# ములుగు వార్త

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ

*గోవిందరావుపేట, ప్రభాతవార్త*



పసర గ్రామపంచాయతీ పరిధిలో మెద్దుల గూడెం గ్రామానికి చెందిన మాడె జగ్గారావు రోడ్డు ప్రమాదంలో మృతి మాడె జగ్గారావు మృతి చెందగా బుధవారం నాడు బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులతో కలిసి మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి బృందం పరిశీలించి నివాళులర్పించి జరిగింది, ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అన్నారు, పసర బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రామచంద్రర్, వార్డు మెంబర్ కళ్యాణి, ఎండి అజీజ్, ఇరుప విజయ, గజ్జి ఏలేందర్, తదితరులు ఉన్నారు,

## ఇమ్మగుడెం తాడ్వాయి రోడ్డుకు మోక్షం కలిగేనా?

### రోడ్డు ఇరుకుతొ ఎన్నో ఇబ్బందులు, అటవీశాఖ అధికారులే ఆటంక పరులు, రోడ్డువెడల్పు పనులపై అంత దుర్మార్గమా?



**తాడ్వాయి ప్రభాతవార్త (20ఫిబ్రవరి)** ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి నుంచి ఇమ్మడిగూడెం రోడ్ల అభివృద్ధికి మోక్షం కలగడం లేదు. గడచిన అయిదేండ్ల కిందట రోడ్డునిర్మాణానికి నిధులు మంజూరిచేశారు. పనులు చేపట్టిన సమయంలొ డి ఎఫ్ ఓ వాహనంలో వచ్చిరోడ్డుపనులకు అటవీ శాఖ అనుమతులు లేవని హెచ్చరించి పనులను కాంట్రాక్టర్ పనులను నిలిపి సామాగ్రినంతా తీసుకుని వెళ్లారు. ఇప్పుటిధాక రోడ్డుకు మోక్షం లేనట్లేనా?అనెవిధంగా మారింది. అటవీశాఖ అధికారులు కాసులకు కక్కుర్తిపడుతు రోడ్లనిర్మాణాలకు అడ్డుపడ్డుతున్నారు. రోడ్డుపనులంటేనె కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదంటున్నారు .ప్రభుత్వంలో ఒకశాఖనె కథా వీల్లకొ ప్రభుత్వం, ఇతరులకొ ప్రభుత్వం ఉందా అనిప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన ఇమ్మడిగుడెం నుంచితాడ్వాయికి డబుల్ రోడ్డు నిర్మాణం లేక ప్రయణికూలు ఇబ్బంది పడుతున్నారు. వందలాది మంది ఈరోడ్డు ద్వారనె వెల్తున్నారు. ములుగుజిల్లావాల్లే కాకుండా భద్రాద్రికొత్తగూడం జీల్లాలోని పలుమండలాలకు చెందిన వాహనదారులు తాడ్వాయి మీదనుంచి వరంగల్, ములుగు,హైద్రాబాద్ ప్రయాణిస్తున్నారు.

## ఈనెల 22న తెవ్వకాసం జిల్లాస్థాయి శిక్షణ తరగతులు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (తెవ్వకాసం) ఆధ్వర్యంలో ఈనెల 22న నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఆసంఘం జిల్లాస్థాయి (శిక్షణ తరగతులు) వర్క్ షాప్ ను నిర్వహించనున్నట్లు ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల లింగస్వామి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి తదుపరి ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

# మండలంలో మరోసారి కులగణన రీసర్వే

కుల గణన సర్వేలో భాగంగా తప్పిపోయిన దరఖాస్తు దారులకు పొడిగించిన గడువు...
కుల గణనకు ఈనెల 28 వరకు చివరి తేది తప్పిపోయిన అందరూ నమోదు చేసుకోవాలి...
స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు అధికారులు అందుబాటులో ఉన్నారు.
కాంగ్రెస్ పార్టీ మండ ల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ



*గోవిందరావుపేట ప్రభాతవార్త*

రాష్ట్ర మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు,ఆన్లైన్ పక్రియ ద్వారా కూడా నమోదు చేసుకునే వెసులుబాటు, రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, గోవిందరావుపేట మండల ప్రజలకు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి రీసర్వే చేపట్టనున్న రాష్ట్ర ప్రభుత్వం. తప్పిపోయిన ప్రతి ఒక్క కుటుంబం సర్వే చేపట్టుకోవాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించి గొప్ప నిర్ణయం తీసుకుంది. ఈ సర్వే ద్వారా కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే చేపట్టింది, కుల గణన సర్వేలో తప్పిపోయినటువంటి కుటుంబ సభ్యులకు కూడ మళ్లీ రీసర్వే చేపట్టడం జరుగుతుంది, రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28 వరకు తేదీని పొడిగించి వెసులుబాటు కల్పించింది, ఉపాధి కోసం వివిధ పనుల కోసమని పట్టణాలు చేరిన గ్రామస్తులు కూడా ఆన్లైన్ ద్వారా కూడా సర్వే చేసుకోవచ్చు లేదంటే స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. అదేవిధంగా అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉన్నారు. కులగణన సర్వే ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థిక లబ్ధి చేకూరాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని అన్నారు. తప్పిపోయినటువంటి ప్రతి ఒక్కరు నమోదు చేసుకుని సర్వేను విజయవంతం చేయాలని కోరారు.

# బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు సబిహా

ఎంపీపీయస్ పాప్కపూర్ పాఠశాలలో ఘన సన్మానం..





**ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఎంపీపీఎస్ పప్కాపూర్ పాఠశాల యందు బదిలీపై వెళ్లిన పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలు సబిహా కి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమమునకు ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కె మల్లయ్య హాజరైనారు. ఈ కార్యక్రమనకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గ్రామ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వివో కుమారి, సమ్మక్క, ఫారూఖ్ సాధత్ అలి, రాజ్ కుమార్, రామ్ చందర్, సబితా, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న సబిహా విద్యార్థులకు బ్యాగులను ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ టీచర్ సబిహా ఈ పాఠశాలకు వచ్చినప్పటి నుంచి విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేశారని, తను ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు బదిలీలు సహజమే కానీ ఆ సమయంలో మనం పాఠశాలలో ఏ విధంగా పనిచేశాము అనేది ముఖ్యం అని, టీచర్ సబీహా అటు విద్యార్థుల తల్లిదండ్రుల, విద్యార్థుల మనసులు గెలుచుకోవడమే గాక అదే సమయంలో తన సహచర ఉపాధ్యాయులకు కూడా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అదేవిధంగా పాఠశాల సమస్య ఏది ఉన్న నా దృష్టికి తీసుకువచ్చేవారని నేను నా శక్తి మేరకు 100 పరిష్కారమయ్యే విధంగా కృషి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు.

# బయ్యక్కపేటలో తిరిగువారం పండుగ

సమ్మక్క పుట్టింట చందావంశస్తులు జాతర నిర్వహన,
గుడిలో అమ్మవారికి ప్రత్రేకపూజలు
ఆకరిమొక్కులతొ భక్తులకు దీవెనెలు
మళ్లీ వచ్చే ఏడాదికి రావడమె..





**తాడ్వాయి,,ప్రభాతవార్త (20ఫిబ్రవరి)** మండలంలోని బయ్యక్కపేటలో సమ్మక్క తిరుగు పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. చందా వంశస్తుల ఇంటఆడబిడ్డ జన్మించింబది..పూజారులంతా సమావేశమై జాతర అనంతరం నిర్వహించే ఈపండుగను గనంగ నిర్వహించారు.ప్రదానపూజారి చందాబాబురావు ఆద్వర్యంలో పూజారులు, ఆడబిడ్డలు డోలివాయిద్యాలతొ పయనమై గుడికి చేరుకున్నారు. ఆడబిడ్డలు గుడిని ఎర్రమట్టితొ అలికి పసుపు, కుంకూమలు,ముగ్గులతొ అలంకరనచేశారు. పూజారులు దూప, దీపనివేద్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ తిరుగుపండుగ తొ ఆకరి మొక్కులను దేవతకు సమర్పించారు. మళ్లీ ఏడాదికీ తీరిగొస్తామని అప్పటిదాక ఇంటిల్లి పాదిని సల్లంగా సూడాలని వేడుకున్నారు. తల్లులకు తనివితీర మొక్కులు!! తల్లులకు భక్తులు తనివితీర మొక్కులు సమర్పించు కున్నారు. తిరిగుపండుగకు భక్తులంతా మొక్కులు సమర్పించుకున్నారు. దూర ప్రాంతాలకు చెందిన భక్తులు సమ్మక్క దేవతకు మొక్కూలు సమర్పించారు. ఈకార్యక్రమంలొ పూజారులు చందా పరమయ్య,సత్యారావు, రఘపతి,కళ్యాణరావు, స్వామి,గోపాలరావు, నాగులమ్మ ప్రదానపూజారి లక్షనరావు తదితరులు. గుడిలొ పూజారులు ప్రత్రేకపూలు,,!! చందా వంశస్తులు సమ్మక్క గుడిలొ ప్రత్యేక పూజలను నిర్వహించారె. అడేరాలకు యాటను మొక్కి మొక్కులు సమర్పించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచివచ్చిన భక్తులు పూజలుచేశారు భయ్యక్కపేటలొ పండుగవాతావరనం నెలకుంది. ఊరంతా తిరుగుపండుగ సందడి,,,!! ఖి బయ్యక్కపేటలొ ఊరంతా సందడి నెలకుంది. సమ్మక్క దేవత పుట్టిన ఊరిలొ సంబరాలు చేశారు. తిరుగుపండుగ రోజున ఊరిలోని అన్నివర్గాల ప్రజలు పుట్టిన ఊరిలో సమ్మక్క దేవత పండుగ చేస్తున్నందున ఊరంతా కదిలివచ్చారు. పుణ్యస్నానాలు చేసి నూతన వస్త్రాలు దరించి గుడికి చేరుకున్నారు. సమ్మక్క దేవతకు తనివి తీరమొక్కులు సమర్పించారు. సమ్మక్కదేవతకు చీరె,సారెలె సమర్పించుకున్నారు. మమ్ములను, అందరిని సల్లంగాసూడాలని మొక్కారు.

ఏటూరునాగారం వార్త

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

టీఎస్ యుటి ఫ్ రాష్ట్ర కార్యదర్శి సమ్మారావు

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం:*



ఈ నెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి సమిష్టి కృషితో అత్యధిక మెజార్టీతోగెలిపించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు అన్నారు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లు,జూనియర్ కాలేజీ ,ప్రభుత్వ డిగ్రీ కాలేజి లను సందర్శిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న ర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచుతాడని అన్నారు . నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని, తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లిస్తానన్న ప్రభుత్వ హామీ అమలు జరగడం లేదన్నారు. రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ, డిప్యూటీ ఇఓ, ఎంఈఓ, డైట్, బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని, గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, ఆశ్రమ పాఠశాల పనిచేస్తున్న పండిట్ పి ఈ టి ల ను అప్గ్రేడేషన్ చేయాలని చేయాలని కెజిబివి ఆశ్రమ పాఠశాల పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య ఏటూరునాగారం మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు పి. కిరణ్ పి. ప్రసాద్ ఉపాధ్యక్షులు ఎమ్. చిట్టీ బాబు ..తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాల్లో తల్లులు, పిల్లలకు అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా కేంద్రంలోని పలు రికార్డులను, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న ఆరోగ్య లక్ష్మీపథకం అమలు తీరును, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, వసతులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న ప్రీ స్కూల్ కార్యకలాపాలను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.

# వేసవి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి

## - పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి
## - పారిశుధ్య నిర్వహణలో అలసత్వం తగదు
## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఈఈలు, ఏఈలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులతో తాగునీరు, ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్లు, పారిశుద్ధ్య నిర్వహణ, పన్ను వసూళ్లపై జూమ్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎల్1, ఎల్2, ఎల్3 జాబితాలోని కుటుంబాల వివరాలను మరోసారి నిశితంగా పరిశీలించాలని, తుది జాబితాను ఈ నెల 28లోగా పూర్తిచేసి ఇవ్వాలని, అర్హులైన నిరుపేదలకు ఈ ఇందిరమ్మ ఇళ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు.

–వేసవి కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలి..:

వచ్చే వేసవికాలం దృష్ట్యా సాగు, తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, ఇందుకు సంబంధించి గ్రామాల వారీగా తాగునీటి కార్యాచరణ ప్రణాళికను ఈ నెల 28లోపు సిద్ధం చేయాలని, బోరు బావుల ఫ్లషింగ్, పైప్లైన్ మరమ్మతు పనులు, ఇతర నిర్వహణపనులు ముందుగానే చేపట్టాలన్నారు. వేసవి ప్రభావం ప్రారంభమైందని, మార్చ్, మే, జూన్ లలో భూగర్భ జలాలు అడుగంటిపోవడం వంటి అంశాల కారణంగా నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ప్రణాళికాబద్ధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మున్సిపాలిటీలోని వార్డులలో, గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి తాగునీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటి వనరులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ట్యాంకుల్లో క్లోరినేషన్, బ్లీచింగ్ సక్రమంగా నిర్వహించాలన్నారు. అలాగే ఏడు రిజిస్టర్ లను తప్పనిసరిగా నిర్వహించాలని, వాటిలో ముఖ్యంగా ఫిర్యాదుల రిజిస్టర్, క్లోరినేషన్ వివరాల రిజిస్టర్, తాగునీటి సరఫరా రిజిస్టర్, పైప్లైన్ లీకేజీల రిజిస్టర్, బ్లీచింగ్ నిల్వల రిజిస్టర్ లను సరైన విధంగా నిర్వహించాలని, మండలాల వారీగా సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేయాలని, వచ్చే మూడు నెలలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

– వందశాతం పన్ను వసూళ్ల చేపట్టాలి..:

జిల్లాలో పన్ను వసూళ్లు 83శాతం పూర్తయిందని, మార్చ్ 1వరకు 90శాతం, 5తేదీ వరకు వందశాతం పన్ను వసూళ్ల లక్ష్యాలను సాధించాలని, ప్రతీమూడు రోజులకోసారి మండలాల్లో అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని, పన్ను వసూళ్లలో వేగం పెంచాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.

–ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచాలి..:

మండలాల్లో సగటు ఉపాధిహామీ కూలీలసంఖ్యను మరింతగా పెంచాలని, ఉపాధి హామీతో పేదలకు జీవనోపాధి వంద రోజుల పనిదినాలను కల్పించాలని, గ్రామీణంలో సమన్వయ సమావేశాలను నిర్వహించాలని సూచించారు.

– స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి..:

స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లు, మూత్రశాలల పెండింగ్ పనులు, కొత్తగా మంజూరైన వాటి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అలాగే యాప్‌లో చిత్రాలను, వివరాలను తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని వివరించారు.

– నర్సరీలలో మొక్కల పెంపకానికి విత్తనాలు వేయాలి..:

నర్సరీలలో మొక్కల పెంపకం సంచుల్లో విత్తనాలు నాటాలని, వాటికి నీటిని అందించాలని, అలాగే నర్సరీల్లో ఉన్న మొక్కలు ఎండిపోకుండా నీరు పట్టాలని, అధికారులు నర్సరీలను సందర్శించి, తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాన్ని, శుక్రవారం రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి, పర్యవేక్షించాలి ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాన్ని, శుక్రవారం రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి, పర్యవేక్షించాలని, అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల ఎత్తు, బరువు కొలతలను, కేంద్రంలో చిన్నారులకు అందించే ఆహారం గురించి పరిశీలించాలని, కిచెన్ గార్డెన్, ప్లాంటేషన్ వంటివి చేపట్టాలని, అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థుల చదువు, ఆహార భద్రత, నాణ్యత ప్రమాణాలు, మెనూ ప్రకారం భోజన తయారీ లాంటి వివిధ అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అదే విధంగా పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల నుంచి చెత్త తొలగింపు నిత్యం సక్రమంగా జరగాలని, గ్రామాల్లో ఫాగింగ్ చేయించాలని, రోడ్లపై చెత్తచెదారం లేకుండా శుభ్రతా చర్యలు చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని, సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. ఈ జూమ్ మీట్ సమీక్షలో జెడ్పీ సీఈవో మాధురీషా, జనగామ మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఘనపూర్ (స్టేషన్) మునిసిపల్ కమిషనర్ రవీందర్, డీపీఓ స్వరూప, ఈఈ హౌసింగ్ మాత్రు నాయక్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, ఈఈ మిషన్ భగీరథ (ఇంట్రా) శ్రీకాంత్, అడిషనల్ డీఆర్డీఏ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.




## అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని నిరసన

*జనగామ టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని ఐదవ వార్డులోని బాణాపురం బైపాస్ నేషనల్ హైవే దగ్గర అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్‌చేస్తూ బైపాస్‌రోడ్డువద్ద సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. గురువారం బైపాస్‌రోడ్డువద్ద టెంట్ వేసి మెడలో పూలదండలు వేసుకొని రిలే నిరాహారదీక్షలో కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజయేందర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జనగామ ఏసీరెడ్డి నగర్ డబుల్ బెడ్‌రూం కాలనీ ప్రజలు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.



## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*దుగ్గొండి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కత్తి మౌనిక రెండో కుమార్తె వేడినీళ్లు పడి ఇటీవల మృతిచెందగా గురువారం 2012లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు తమ స్నేహితురాలికి చేయి చేయి కలిపి మనోధైర్యం కల్పించి కుటుంబాన్ని పరామర్శించి రూ.17500 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రజిన్, శ్రీధర్, శ్రీకాంత్, రాజు, క్రాంతికుమార్, తిరుపతి, అనిల్, అజయ్, వినయ్, సుమన్, శ్రీకాంత్, శ్రావణ్, సతీష్, రాజేష్, రమ్య, మాధవి, గౌతమి, అనూష, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌ఎంపిలో మండల నూతన కమిటీ ఎన్నిక

*దుగ్గొండి, ఫిబ్రవరి, 20, ప్రభాతవార్త*

ఆర్‌ఎంపిల మండల నూతన కమిటీ అధ్యక్షులుగా పుప్పాల శ్రీనివాస్‌ను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో



గురువారం ఆర్‌ఎంపిల సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులుగా పాలడుగుల సాంబయ్య, ప్రధానకార్యదర్శిగా బొమ్మెరబోయిన రాజ్‌కుమార్, సహాయకార్యదర్శి మోటపోతుల కృష్ణ, కోశాధికారి పాలడుగుల జీవన్, కార్యవర్గ సభ్యులుగా బూర ప్రకాష్, కొత్తపెల్లి లింగమూర్తి, చెట్టి రాజు, తడుక వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులుగా కూచన రమేష్, గుండెబోయిన కుమారస్వామి, పొగాకు రమేష్, శ్రీరామోజు శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రథమ చికిత్సను అందించే విధంగా చేయిస్తామన్నారు.

## సుందర్‌రాజ్‌యాదవ్‌ను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలి

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ స్వతంత్ర అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్‌కు



మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, మండల బీసీ సంఘాల ఆధ్వర్యంలో సిద్దార్థ గురుకుల పాఠశాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్ కరపత్రాలను ఆవిష్కరించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నారి రవియాదవ్, మరుపల వీరస్వామి, విజయ, ముంజ లక్ష్మి, సిహెచ్ రంజిత్, కొడకండ్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

*దుగ్గొండి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం బాలింతలకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం బీపీ, షుగర్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యంతో పాటు రవాణా సౌకర్యం పారితోషికం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, ఎల్‌టి స్వప్న, ఆశాకార్యకర్త సరళ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించిన నార్కోటిక్స్ సిఐ రవీందర్

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

తెలంగాణ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో గురువారం హన్మకొండలోని లష్కర్ బజార్ ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ లో ఉదయం ప్రార్ధన సమయం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1000 మంది విద్యార్థులు ప్రార్థనలో పాల్గొనగా



ధూమపానం, మద్యం, డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. వరంగల్ నార్కోటిక్స్ ఎన్ ఫోర్స్ మెంట్ వింగ్ ఇన్ స్పెక్టర్ బి.రవీందర్, సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్ ఐ) సాయిలు, ఇతర సిబ్బంది విద్యార్థులకు ప్రాక్టికల్ గా కసరత్తులు చేసి చూపించారు. ఖినో స్మోకింగ్, నో ఆల్కహాల్, నో డ్రగ్స్‌ఖి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో డ్రగ్స్ పొగతాగడం లేదా పాఠశాల ఆవరణలో అక్రమంగా గంజాయి అమ్మడం వంటివి జరిగితే తమకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. గంజాయి అక్రమ విక్రయాలపై విద్యార్థులు పోలీసులకు లేదా పాఠశాల సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. అలాంటివారి పై మేము పిర్యాదు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఎటువంటి పరిస్థితుల్లోనైనా వారిని అదుపులోకి తీసుకుంటాము అని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను, పాఠశాల విద్యార్థులను డ్రగ్స్‌కు దూరంగా ఉంచాలి. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్‌ను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా చర్యలు తీసుకుంటోందని రవీందర్ అన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో సత్య సాయి నగర్

**మౌలిక వసతుల కల్పన కోసం కాలనీవాసుల ఎదురుచూపు**

*ఖిలా వరంగల్ ,19 ఫిబ్రవరి, ప్రభాతవార్త*

వరంగల్ సత్య సాయి నగర్ గతంలో తిమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రాంతం తరువాత మొట్టమొదటిసారిగా మున్సిపల్ పరిధిలో నీ ఆరో డివిజన్లో 5 సంవత్సరాలు,ప్రస్తుతం 43వ డివిజన్ పరిధి లో కలిసి ఐదు సంవత్సరాలు కావస్తుంది. మొత్తంగా మున్సిపల్ పరిధిలో విలీనమై 10 సంవత్సరాలు కావస్తున్న అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు, ఖమ్మం హైవే పక్కన ఇన్నర్ రింగ్ రోడ్డుకు అతి దగ్గరగా ఉన్న వరంగల్ చౌరస్తాకు కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతం కనీస మౌలిక





సదుపాయాలకు నోచుకోలేదు. ఇప్పటికీ కాలనీలోకి వెళ్లే ప్రధాన రహదారి లేదు అంతర్గత రోడ్లు లేక పోవడంతో కాలనీవాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలాగే డ్రైనేజ్ లేక పోవడంతో మురికి నీరు ఇండ్ల ముందు నుండి ప్రవహిస్తుంది దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గత ప్రభుత్వంలో అప్పటి శాసనసభ్యులు ఆరూరి రమేష్ కు కూడా పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ఏలాంటి ఫలితం లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. కాలనీ వెనక భాగంలో ఉన్న బెస్థం చెరువు లో వాడిన నీరు నీరు చేరి కలుషితమవుతుంది.

మా కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షాకాలం వస్తే డివిజన్ ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుంది.. గత ప్రభుత్వంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యేకు, ప్రస్తుత ఎమ్మెల్యేలకు కూడా అనేకసార్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మా కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తారని ఆశిస్తున్నాము

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**వరంగల్ హనుమకొండ ప్రాంతాలలో స్మార్ట్ సిటీ పనుల పరిశీలన....**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను గుత్తేదారులను ఆదేశించారు. గురువారం వరంగల్ హన్మకొండ ప్రాంతాల్లో కొనసాగుతున్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా



నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా వరంగల్ పరిధి సుందరయ్య నగర్ లో సి సి రోడ్ డ్రైన్, 18 వ డివిజన్ పరిధి క్రిస్టియన్ కాలనీ లో గల కమ్యూనిటీ హాల్ చింతల్ లో సి సి రోడ్ డ్రైన్, 33 వ డివిజన్ శాంతి నగర్ లో కొనసాగుతున్న స్మశాన వాటిక అభివృద్ధి పనులతో పాటు హన్మకొండ పరిధి హసన్ పర్తి భీమారం లో సి సి రోడ్ డ్రైన్ పనులను కమిషనర్ కొలతల ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ లు శ్రీనివాస్ సంతోష్ బాబు డిఈలు రవి కిరణ్ రాజ్ కుమార్ ఏఈలు మోజామిల్ సతీష్ స్మార్ట్ సిటీ పిఎంసి భాస్కర్ రెడ్డి శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను వేరుగా అందించడం పై అవగాహన కల్పించండి:

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**56 వ డివిజన్ లో స్వచ్ఛ సర్వేక్షన్ 2024 అవగాహన కార్యక్రమం.....**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

తడి పొడి చెత్తను వేరుగా అందించడం పై నగర ప్రజలకు అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2024 అవగాహన కార్యక్రమంలో భాగంగా 56 వ డివిజన్ గోపాల్ పూర్ లో తడి పొడి చెత్తను వేరు చేసి అందించడం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన శానిటరీ సిబ్బందికి శిక్షణ తదితర అంశాల అవగాహన కోసం గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ ముఖ్య అతిథి గా హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సమగ్ర శానిటేషన్ నిర్వహణ లో భాగం గా తడి పొడి చెత్తను అందజేయడం, సేకరించడం పై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి చైతన్యం కలిగించాలని తడి పొడి చెత్తను కలిపి అందించడం వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు తెలియజేయాలని, రిసోర్స్ పర్సన్ లు వారి పరిధి లోగల నివాస గృహాల ప్రజలకు తడి చెత్త ద్వారా కంపోస్టు తయారీ విధానాన్ని వివరించి ప్రోత్సహించడం ద్వారా పరోక్షం గా డంప్ యార్డు లకు చేరే తడి చెత్త పరిమాణాన్ని తగ్గించ వచ్చునని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డా. రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్ ,ఎంహెచ్ఓ డా. రాజేష్ టిపిఎంసి రమేష్ సూపర్వైజర్లు నరేందర్ భాస్కర్, వావ్ ప్రతినిధి పవన్ సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఆర్పీలు డి ఆర్ సి సి సెంటర్ల సిబ్బంది, ఎస్ఎల్ఎఫ్ టిఎల్ఎఫ్ ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకున్న ప్రేరణ ఫౌండేషన్

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని న్యూ శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ప్రేరణ ఫౌండేషన్ దత్తత తీసుకున్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న దాదాపు 30 మంది విద్యార్థులకు సంబంధించి బోధనా సామాగ్రి మరియు పౌష్టికాహారం కూడా ఈ సంస్థ అందించనుంది. గురువారం న్యూ శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ తరఫున విద్యార్థులు తల్లిదండ్రులను మరియు స్థానిక పెద్దల ఆధ్వర్యంలో ప్రేరణ ఫౌండేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



రిటైర్డ్ కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ కూరాకుల భారతి హాజరయ్యారు. డివిజన్ నాయకులు జూపాక వేణు, కోడెం సురేష్ బాబు యువ జన విద్యావేత్తలు కూడా పాల్గొని ప్రేరణ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. విద్యా వికాస ఫౌండేషన్ ఈ ప్రాథమిక పాఠశాలను విద్యాపరంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో తల్లిదండ్రులను మరియు గ్రామీణ పెద్దల సహకారంతో పాఠశాల విద్యార్థులకు బోధన సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన కూరాకుల భారతి మాట్లాడుతూ ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలో పలుచోట్ల విద్యార్థులతో పాటు యువజనలకు కూడా రాత్రిపూట విద్యాబోధన చేయడం అభినందనీయమని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తగినంత తర్ఫీదు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల వల్ల అనేకమంది పిల్లలు విద్యలో ప్రతిభ చూపుతున్నారని నగరంలోని మిగతా ప్రాంతాల్లో కూడా ఫౌండేషన్ తన కార్యక్రమాలను విస్తరిస్తే తన సహాయం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. నగరంలోని మిగతా స్వచ్ఛంద సంస్థలు , దాతలు ముందుకు వచ్చి ప్రేరణ పౌండేషన్కు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## రామప్పలో ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ రవీందర్

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేస్తున్న క్యూ లైన్లు, భద్రత ఏర్పాట్లను ములుగు డీఎస్పీ రవీందర్ పరిశీలించారు. ఈనెల 26న ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన, కాకతీయుల నాటి కట్టడం రామప్ప దేవాలయంలో శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులు మూడు రోజులపాటు అధిక సంఖ్యలో పాల్గొంటారని అన్నారు. అనంతరం పార్కింగ్ స్థలాలను మరియు కళ్యాణ స్థలాన్ని పరిశీలించి వాహనదారులకు పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకూడదని అన్నారు. వారి వెంట ములుగు సిఐ శంకర్, స్థానిక ఎస్సై జక్కుల సతీష్, ఎండోమెంట్ అధికారులు తదితరులు ఉన్నారు.



# స్త్రీనిధి రికవరీ లక్ష్యాలపై అశ్రద్ద వహిస్తే చర్యలు తప్పవు

### - సిబ్బంది పనితీరు మెరుగుపర్చుకోవాలి
### - నిర్దేశించుకున్న లక్ష్యాలు నెరవేర్చాలి
### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్త్రీనిధి రికవరీలో లక్ష్యాలపై సిబ్బంది అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశం హాల్‌లో గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారి ఆధ్వర్యంలో స్త్రీనిధి, మహిళాశక్తి, ఇందిరమ్మ క్యాంటిన్, బ్యాంక్ లింకేజి తదితర అంశాలపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ముందుగా స్త్రీనిధి కార్యకలాపాలపై సమీక్షిస్తూ రికవరీ లక్ష్యాలపై అశ్రద్ధ వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డిపిఎం, ఎపిఎమ్, సిసిలతో కలెక్టర్ సమీక్షిస్తూ కాలయాపన తగదన్నారు. రికవరీలపై పట్టుసాధించాలని నిరంతరం సమీక్షిస్తూ కఠిన చర్యలు తీసుకుంటేనే తప్ప సాధ్యం కాదని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రగతి సాధించాలన్నారు. మహిళాశక్తి పథకం ఎంపిక, ప్రగతిపై కలెక్టర్ సమీక్షిస్తూ పథకం విస్తృత పరచాలని, లబ్ధిదారులు ఎంపిక వేగవంతంగా ఉండాలని, మార్చి నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. ఇంటి నిర్మాణం కొరకు చేపడుతున్న ఇటుకల తయారీ యూనిట్‌పై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, ఇటుకల తయారీ యూనిట్ ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ పథకానికి లబ్ధిదారులను త్వరితగతిన గుర్తించి ఎంపిక చేయాలన్నారు. బ్రిక్ యూనిట్ స్థాపనకు లబ్ధిదారులను సందర్శింప చేయాలన్నారు. యూనిట్‌పై పూర్తి అవగాహనా వచ్చిన తర్వాతనే బ్రిక్‌యూనిట్ మంజూరు చేయాలన్నారు. ఇందిరా మహిళా క్యాంటీన్ లలో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీమండలానికి ఒక మహిళా క్యాంటిన్ తప్పని సరిగా ఏర్పాటు చేయించాలన్నారు. సోలార్ యూనిట్లు రఘునాథపల్లి, పాలకుర్తిలలో ప్రారంభించెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంక్ లింకేజిలో లక్ష్యాలు సాధించాలన్నారు. వెనుకబడిన మండలాలపై దృష్టిపెట్టాలని అధికారులకు తెలిపారు. ఈ సమీక్షసమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత ఉపాధి హామీ పథకం అదనపు పిడి చంద్రశేఖర్, డిపిఎంలు ఏపిఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.








## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతి

*జనగామ టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*

ఎంసీహెచ్ ఆస్పత్రి అండ్ మెడికల్ కాలేజీ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరుతూ సీఐటీయు



జనగామ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. గురువారం జనగామ మండలం పసరమడ్ల గ్రామ పరిధిలోని ఎంసీహెచ్ ఆస్పత్రి అండ్ మెడికల్ కళాశాలలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే తమకు రావాల్సిన పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో సీఐటీయు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎంసీహెచ్ అండ్ మెడికల్ కాలేజీ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందితోపాటు సీఐటీయు నాయకులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్

*జనగామ టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*

రాత్రి సమయాల్లో ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ పి.దామోదర్‌రెడ్డి తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ పి.దామోదర్‌రెడ్డి నిందితుడి అరెస్ట్‌ను చూపారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ జనగామ మండలం మరిగడి గ్రామం కోటగుట్ట తండాకు చెందిన బానోతు కిరణ్ (35) ప్రస్తుతం జనగామపట్టణంలోని వీవర్స్ కాలనీలో నివాసం ఉంటూ జనగామలోని గ్రెయిన్ మార్కెట్ యార్డులో హమాలీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడని, హమాలీ పనిద్వారా వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు, అలాగే మద్యానికి అలవాటుపడి జల్సాలకు బానిసై ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనం చేయాలని నిశ్చయించుకున్నట్లు తెలిపాడన్నారు. ఈక్రమంలోనే ఈనెల 18వ తేదీన రాత్రి ఓల్డ్‌బీట్ బజార్ ఏరియాలో ఓ రేకుల ఇంటికి తాళంవేసి ఉండగా అదనుగా భావించి ఆ ఇంటికి ఉన్న సిమెంట్ వెంటిలేటర్‌ను పగులగొట్టి ఇంట్లోకి దూరి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. గురువారం జనగామ పట్టణంలోని నెహ్రూపార్కువద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా వారిని చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించగా ఈనెల 18వ తేదీన చేసిన దొంగతనాన్ని ఒప్పుకున్నాడని తెలిపారు. కాగా, దొంగతనం జరిగిన విషయమై కేసునమోదైన 24గంటల్లోనే జనగామ పోలీసులు నిందితుడిని పట్టుకున్నట్లు, నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్‌ఐ భరత్, కానిస్టేబుళ్లు జి.రమేష్, పులి అరవింద్, సురేష్‌లను డీసీపీ అభినందించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ వందకు కాల్‌చేయాలని, అలాగే రాత్రి 11గంటలు దాటిన తరువాత అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దన్నారు. ఎవరైనా ఊరికి వెళ్లితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా ప్రతీ వాహనదారులు అందరూ వాహనాలకు తప్పనిసరిగా నెంబర్‌ప్లేట్స్ కలిగి ఉండాలని సూచించారు.




## క్రికెట్ క్రీడాకారులకు జెర్సీ టిషర్ట్ లు పంపిణి...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి లో జరుగుతున్న లీగ్ మ్యాచ్ క్రికెట్ క్రీడాకారుల జట్టుకు జెర్సీ టిషర్ట్ లు పంపిణి చేసిన తనుశ్రీ ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఎలుక సంతోష్... కార్యక్రమంలో ఎలుక దేవయ్య , ఎలుక రాజు, ఎలుక అంజనేయులు ,ఎలుక ఓంకార్, జెల్ల అజయ్, మామిడి అనిల్ నెరేళ్ల స్వామి దాసరి మల్లేశం మధు, స్వామి, తిరుపతి రఘుపతి, క్రీడాకారులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి...

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూరు గ్రామానికి చెందిన రామంచ మనీ వర్ధన్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వైకుంఠం, జేరిపోతుల సునీల్, రఘు, పెంట రాజు, తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాలు నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*ఫిబ్రవరి 20, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ ;*

జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దీనిపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గురువారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవిందర్ లతో కలిసి మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలోని 16 పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు రచించాలని, అవగాహన, చైతన్యం కల్పించడం వల్ల సమాజంలో మార్పును తీసుకు రావచ్చునని అన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గురించి, ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయనే వివరాలను పోలీసు, ఎక్సైజ్, టిఎస్ న్యాబ్, అటవీ, జీఆర్పీ పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి రవీందర్ మాట్లాడుతూ ప్రతి నెల నార్కోటిక్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మత్తు పదార్థాల కు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100, సమీప పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, , డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చందర్, ఎఫ్ ఆర్ ఓ సందీప్, నార్కోటిక్స్ డిఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్, టీఎస్ న్యాబ్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్

*కరీంనగర్,ప్రభాతవార్త:*

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల బ్యాలెట్ బాక్సులను వేరువేరుగా ఏర్పాటు, విభజన స్పష్టంగా ఉండాలన్నారు. పోలీస్ బందోబస్తు, బారీకేడ్ల ఏర్పాటు, పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లపై పోలీసు, రెవెన్యూ అధికారులతో చర్చించారు. స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని వైపులా సీసీ కెమెరాలు అమర్చాలని అన్నారు. ఫైరింజన్ 24గంటలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు పంపే ప్రతి బాలెట్ బాక్స్ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి లాక్ సిస్టం సరిచూసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల సిబ్బంది సమన్వయముతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

సకాలంలో పన్నులు చెల్లింపు చేసి పట్టణాభివృద్ధికి సహకరించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఈసంపెల్లి జోనా కమీషనర్ పురపాలక సంఘం నర్సంపేట వారి ఆదేశానుసారం ఐసి



మేనేజర్ టి.సంపత్ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని 24 వార్డులలో ఇంటి పన్నులు, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వంద శాతం వసూలు చేయాలని వాణిజ్య, వ్యాపారం చేసే వాళ్లందరూ కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులు 100 శాతం వసూలు చేయాలని, వాణిజ్య, వ్యాపారం చేసే వాళ్లందరూ కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని వ్యాపారస్తులు అందరికి తెలియపరచాలని, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లకు తెలిపారు. ఇట్టి విషయంలో ఎలాంటి అలసత్వం వహించిన మీ పైన శాఖరపరమైన చర్యలు తీసుకోబడుతున్నాయన్నారు. అనంతరం 24 వార్డులలో వేసవి కాలం దృష్ట్యా నీటి సరఫరాపై వాటర్ పైప్‌లైన్, చేతిపంపు, మంచినీటి బావిలను తనిఖీ చేశారు.

# మృతుని కుటుంబానికి మిత్రుల పరామర్శ

నర్సంపేట, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

పట్టణానికి చెందిన మంద రవి అనారోగ్యంతో మృతిచెందగా 2004-2005 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి మిత్రులు చేయి చేయి



కలిపి రూ.33500 రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో ఎస్సెస్సీ ఫ్రెండ్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ కే.నాగార్జున, ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శి గూడూరు సందీప్, ఫ్రెండ్స్ అసోసియేషన్ కోశాధికారి ఆర్.హరీష్, ఎం.రాజు, బి.జగదీష్, ఎస్.రామకృష్ణ, కమ్మంపటి కిరణ్, రుద్రోజు నరేష్, దండు వెంకన్న, అశోక్, కార్తిక్, కృష్ణ, కపిల్, తదితరులు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# పాత్రికేయులపై దాడి అమానుషం

నల్లబెల్లి, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

పాత్రికేయులపై దాడులు చేయడం అమానుషమని నల్లబెల్లి విలేకరుల సంఘం సభ్యులు మండిపడ్డారు. నర్సంపేట మండల కేంద్రంలోని ప్రాతికేయుడు దుడ్డి వికాస్‌పై అధికార పార్టీ నాయకుడు దాడి చేసి గాయపరచ్చడం హేయమైన చర్య అని ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తూ ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే విలేకరులపై దాడు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. గురువారం వారు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి విలేకరుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# బాలల హక్కులు, బాల్య వివాహాల చట్టాలపైన అవగాహన సదస్సు

నల్లబెల్లి, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో గల (కేజీబీవీ) కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కులు, వివాహ చట్టాలపైన అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ అవగాహన సదస్సులో (జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్) వరంగల్, హనుమకొండ ఎన్జీవో కో-





ఆర్డినేటర్ తోట శిరీష మాట్లాడుతూ బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు, బడి మానివేసిన పిల్లలు, బాలలపై లైంగిక వేదింపులు, అక్రమ రవాణా తదితర సమస్యలపై వివరించారు. వాటికి సంబంధించిన చట్టాలను, పిల్లలకు తెలిపారు. నల్లబెల్లి ఎస్‌హెచ్‌వో గోవర్ధన్ మాట్లాడుతూ పిల్లలు అన్ని రంగాలలో ముందు ఉండాలని దాని కోసం చదువుపైన ఇష్టం పెంచుకొని వారు ఆ దిశగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఐసీపీ సుమన్ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం బాలలకు హక్కులను అనగా జీవించే హక్కు రక్షణ పొందే హక్కు పాల్గొనే హక్కు, అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ బాధ్యతలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ అరుణ, కేజీబీవీ ప్రిన్సిపాల్ సునీత, ఎన్జీవో ప్రతినిధులు ప్రశాంతి, గాయత్రి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ



నల్లబెల్లి, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

మండలంలోని గోవిందాపూర్‌శివారు వేదానగర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి జిల్లా మునీందర్ మామ పిండి చంద్రయ్య మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి పరామర్శించి, మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు నల్లబెల్లి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిజిడిపిఎస్ సలహా కమిటి సభ్యునిగా కంచ ఐలయ్య

నర్సంపేట, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

తెలంగాణ అభివృద్ధి, ప్రజాపాలన తెలంగాణ ప్రభుత్వానికి సలహా సూచనలు ఇచ్చేందుకు గాను ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కమిటీలో ప్రొఫెసర్ కంచ ఐలయ్యకు చోటుదక్కింది. నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన ప్రొఫెసర్ కంచ ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వ సలహా కమిటీలో సభ్యునిగా ఉండటం ఎంతో హర్షనీయమని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు. ఈ కమిటీలో యూజీసీ మాజీ చైర్మన్ సుఖ్‌దేవ్‌తోరట్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భూక్య సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ప్లానింగ్, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో పనిచేయనున్నట్లు తెలిపారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

# నర్సంపేట మహిళలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం

నర్సంపేట, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశాల సందర్భంగా నర్సంపేట నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళ నాయకురాళ్లకు పదవులు లభించాయి. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



ఆదేశాల మేరకు జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదులో మహిళా నాయకురాళ్లు ముందంజలో ఉన్నందున ఈ పదవులు వరించినట్లు తెలిపారు. మహిళా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు అలకాంబ, రాష్ట్ర అధ్యక్షురాలు సునిత రావుల ఆధ్వర్యంలో పదవులు ప్రకటించినట్లు తెలిపారు. జిల్లా ఆర్గనైజ్ సెక్రటరిగా కోతి మమత, ప్రధాన కార్యదర్శిగా బుర్రి సునిత, తూటి పావని, నెక్కొండ మండల అధ్యక్షురాలుగా తాటిపర్తి నాగేంద్రమ్మ, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా శిరీష, దుగ్గొండి మండల అధ్యక్షురాలుగా వెండి సక్కుబాయి, చెన్నారావుపేట అధ్యక్షురాలుగా బండి పద్మ, నర్సంపేట రూరల్ అధ్యక్షురాలుగా సూరం సాంబలక్ష్మి నియమితులైనట్లు తెలిపారు.

# శాంతిభద్రతలు ఆటంకం కలిగించవద్దు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

గ్రామస్తులంతా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నెక్కొండ సిఐ శ్రీనివాస్ అన్నారు.



మండలంలోని కోనాపురం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గురువారం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గొడవలు, ఘర్షణలు అభివృద్ధిని అడ్డుకుంటాయన్నారు. పోలీస్ వ్యవస్థ ఎప్పుడు పటిష్టంగా ఉంటుందని దీనికి గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమన్నారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో నిఘా కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమన్నారు. దీనిపై దాతలు, ప్రముఖులు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఓ నిఘా కెమెరా రక్షకుడిలాగా ఉండి నేరస్తులను పట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్‌రెడ్డి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 112 క్వింటాళ్ల నూకలు పట్టివేత

నెక్కొండ, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

డీసీఎంలో అక్రమంగా తరలిస్తున్న 280 బస్తాల నూకలు(112 క్వింటాళ్లు)ను పట్టుకున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.తొర్రూరుకు చెందిన డ్రైవర్ జాటోతు సంతోష్(25)పై నూకలను తరలిస్తున్న క్రమంలో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీటి విలువ అందాజ రూ.2లక్షలు ఉంటుందని సివిల్ సప్లై డీటీ సంధ్యారాణి సమక్షంలో పంచనామ నిర్వహించి శాంపిల్‌ను సేకరించినట్లు వారు పేర్కొన్నారు.

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు.ఇంటర్ మీడియట్ పరీక్షలు నిర్వహణపై గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ అధికారి, పోలీస్, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, పోస్టల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొదటి, రెండవ సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 1820 మంది, ద్వితీయ సంవత్సరం లో1795 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ఒకటి, సిట్టింగ్ స్క్వాడ్ 2, జిల్లా పరీక్షల కమిటీ ఒకటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులు చెక్ లిస్ట్ ప్రకారం నివేదికలు అందచేయాలని తెలిపారు.



పరీక్షలు ప్రారంభం నుండి పూర్తి అయ్యే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో తరలించొద్దని భద్రత మధ్య తరలించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, సురక్షిత మంచినీరు ,అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని మున్సిపల్. కమిషనర్ కు సూచించారు. పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బంది సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, కాలిక్యులేటర్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదని అన్నారు. విద్యార్థులను నిశిత పరిశీలన తదుపరి మాత్రమే విద్యార్థులను పరీక్ష కేంద్రాల లోనికి అనింతిం చాలని అన్నారు. తనిఖీకి వచ్చే అధికారులకు కూడా సెల్ ఓహిన్స్ అనుమతి ఉండదని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని సూచిం చారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని అన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా. పరీక్ష వ్రాయడానికి అనువైన వాతావరణంతో పాటు బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బస్సులు ఏర్పాటుచేయాలని సూచించారు. ఇంటర్ మీడియట్ అధికారి వెంకన్న, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఆర్టీసీ డిఎం ఇందు, డిఎస్పీ నారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పోస్టల్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, వైద్య ఆరోగ్య శాఖ నుండి డా శ్రీదేవి తదితరులు. పాల్గొన్నారు.

## విద్యార్థులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

*చిట్యాల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*



విద్యార్థులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని నెహ్రూ యువ కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ రాజు అన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సువిద్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాచారచన, పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేశా రు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కందికొండ రాజు లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర పై మంత్రి కోమటిరెడ్డి వాక్యాలను ఖండిస్తున్నాం

**మాజీ పిఎసిఎస్ చైర్మన్, గండ్ర యువసేన జిల్లా అద్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**

*గణపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై మంత్రి కోమటిరెడ్డి వాక్యాలను ఖండిస్తున్నామని గణపురం మాజీ పిఎసిఎస్ చైర్మన్, గండ్ర యువసేన జిల్లా అద్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు.భూపాలపల్లిలో బుధవారం జరిగిన రాజ లింగమూర్తి హత్య విషయంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. హత్య విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని, హత్య కు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలు, పోలిసులు చెప్పున్నప్పటికి , కావాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు , మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు , మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.మీ పార్టీలో అంతర్గత స్వేచతో కొట్లాడుకునే మీరు ప్రజలను పక్కదారి పట్టించేందుకు చిల్లర మాటలు మానేయాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసని, ప్రభుత్వంలో ఉన్నది మీరే కదా దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు... మీ అసమర్ధ పాలనను కప్పిపుచ్చుకోవడానికి బి ఆర్ ఎస్ పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

## శివరాత్రి సందర్భంగా కోట గుళ్ళలో శ్రీరామ భజన మండలి భజనలు

*గణపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

ఈనెల 26 బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా శివ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గణపురం మండల కేంద్రానికి చెందిన శ్రీరామ భజన మండలి సభ్యులు భజనలు నిర్వహించనున్నారు. బుధవారం అర్ధరాత్రి లింగోద్భవ సమయం అభిషేకం అనంతరం శ్రీరామ భజన మండలి సభ్యులు ఆలయ ప్రాంగణంలో భజనలు చేయనున్నారు. భజన కార్యక్రమం నిర్వహించే శ్రీరామ భజన మండలి సభ్యులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆహ్వానం పలికింది.

## నూతన వధూవరులను అశీర్వదించిన పుట్ట మధు

*కాటారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో పోటు తిరుపతి రెడ్డి కుమారుడు ఆదర్శ్ రెడ్డి కవిత రెడ్డి వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. అదేవిధంగా మద్దులపల్లిలోని కాలనేని లక్ష్మి వెంకటస్వామి కుమార్తె అక్షిత నూతన వస్త్రలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో వారితో పాటు బిఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, నాయకులు కొండగొర్ల వెంకటస్వామి, ముల్కలపల్లి శ్రీలక్మి, జక్కు శ్రవణ్, మెడిగడ్డ దుర్గారావు, తైనేని సతీష్, జాడి శ్రీశైలం, ఆడెపు రమేష్, తుటి మనోహర్, వంశీ, రత్న రమేష్ రెడ్డి, గాజుల విక్రమ్ పటేల్, బండం లక్ష్మారెడ్డి, వావిల్లా సుధాకర్తోపాటు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన కమిషనర్

*భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరీ 20, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని జరుగుతున్న శానిటేషన్ పనులను కమిషనర్ బిర్రు శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం 8వ,10వ వాడలో జరుగుతున్న శానిటేషన్ పరిధిలో పరిశీలించి అవార్డులలో శాంతి చేర్ సిబ్బందితో కలిసి కాలనీ నుండి యజమానులతో మాట్లాడుతూ రోజువారి శత సేకరణ రోడ్లు శుభ్రంగా ఉంచుట, డ్రైనేజ్ క్లీనింగ్ గురించి ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఒకవేళ వార్డులలో చెత్త సేకరణ పనులు ఇతర సమస్యలు ఉంటే మున్సిపల్ కార్యాలయానికి అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నవీన్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ దేవేందర్, వార్డ్ మున్సిపల్ జవాన్ పాల్గొన్నారు.



## మృతుడు ఎల్లయ్య కుటుంబ సభ్యులను వరమర్శించిన డి ఎం.

*చిట్యాల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*



మండల కేంద్రానికి చెందిన హమాలి కార్మికుడు ఆరేపల్లి ఎల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ పి. రాములు, ఆఫీస్ సూపరిండెంట్ గంగాధరి రాజులు గురువారం పరామర్శించి, ఓదార్చారు. హమాలీ కార్మికుడు ఎల్లయ్య కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. వారి వెంట హమాలీలు సరి గొమ్ముల సురేష్, కటుకూరి కుమార్, శీల పాక నాగరాజు ఉన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు**


*గణపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



కష్టపడి చదివి పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పే బ్యాక్ సొసైటీ నినాదంసందర్భంగా విద్యార్థులకు ప్యాడ్ లను గురువారం పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు ఇతర సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలని అందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సూచించారు. పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసెందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్లస్వామి బీసీ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ దూడపాక దుర్గయ్య ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ ఇంజపెల్లి రవికుమార్ బొల్లి రమేష్ ఉపాధ్యాయులు ఇన్చార్జి ప్రిన్సిపాల్ భరత్ కుమార్ శ్రీనివాస్ రాంబాబు షకీరా బేగం సరిత కుమారస్వామి సదానందం ముస్తాక్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర

*మహాముత్తారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని బోర్లాగూడెంలో గురువారం ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతరను జాతర నిర్వాహలు బుధవారం సారలమ్మ ను గద్దెల వద్దకుతీసుకువచ్చారు. సమ్మక్కను రాళ్లవాగు నుండి లక్ష్మి దేవరాతో బభజనత్రిలతో పూజలు నిర్వహించి గద్దెల వద్దకు తీసుకువచ్చారు. శివాసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తులు తండోపా తండాలుగా తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేసారు. దేవతలకు కానుకలు, టెంకాయలు మొక్కులు సమర్పించుకున్నారు. కుటుంబ సభ్యులందరు యోగ గ్జిమాలతో ఉండాలని దేవతలను వేడుకున్నారు.

# నిబంధనలు పాటించని ఆయూష్ హాస్పిటల్‌ను సీజ్ చేయాలి

**-జిల్లా అధనపు**

**కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**



*మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:*

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, కనీసం రికార్డులు కూడా మెయింటెన్ చేయని ఆయూష్ ఆసుపత్రిని సీజ్ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ కోరారు. గురువారం సంబందిత వినతిపత్రాన్ని జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్ వత్సల్‌టొప్పొకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ గిరిజన జిల్లాలో ఉన్న గిరిజన ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆరోగ్యశాఖ నియమ నిబంధనలు పాటించకుండా టెస్టుల పేరుతో, సర్టరీల పేరుతో అధిక డబ్బుల వసూలుకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అర్హతలేని వ్యక్తులతో ల్యాబ్, మెడికల్ షాపులు నిర్వహిస్తున్న ఆసుపత్రులను సీజ్ చేయాలన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ కోసం ధరకాస్తు చేసుకోగా ఆసుపత్రి నుండి ఇప్పటి వరకు అప్రూవ్ చేయకపోవడంతో అమాయక గిరిజనులను గత ఆరు నెలల నుండి తిప్పించుకొని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్, సురేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు వ్రాయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మరిపెడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:*



వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలని, పదొవ తరగతి విద్యార్థులు భయం వీడి ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, జూనియర్ కాలేజ్, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించారు. స్టడీ అవర్‌లో విద్యార్థుల వద్దకు వెళ్లి పరీక్షల సంసిద్ధతపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనభర్చాలన్నారు. పరీక్షల సమయం సమీపిస్తున్నందున పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలన్నారు. విద్యార్థుల వ్యక్తిగత, విద్య తదితర అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వసతి గృహాల్లోని పరిసరాలను ప్రతినిత్యం శానిటేషన్ చేయాలన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలన్నారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకుంటూ నాణ్యమైన కూరగాయాలను మాత్రమే వాడాలని అన్నారు. వారి వెంట ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ ఉన్నారు.

## గాయపడిన బాలికకు ఆర్థికసాయం అందజేత

*మరిపెడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:*

మున్సిపాలిటి కేంద్రంలో గత కొద్దిరోజుల క్రితం తిరుమలాయపాలెం మండలం మేడిదపల్లి గ్రామం నుండి మరిపెడకు వస్తున్న క్రమంలో లారీ ఎదురుగా వచ్చి ఆటోను ఢీకొట్టడంతో మరిపెడ బంగ్లాలోని సెయింట్ అగస్టిన్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న వలక సమంతకు తీవ్ర గాయాలు కాగా హైద్రాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మరిపెడ మండల యాదవ సంఘం స్పందించి సంఘం తరుపున చిన్నారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.12500 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తమ బిడ్డను ఆదుకోవాలని చిన్నారి తల్లిదండ్రులు కోరుతున్నారు. యాదవ సంఘం సభ్యులు రేఖ అశోక్‌యాదవ్, రమేష్‌యాదవ్, వెంకన్నయాదవ్, రాజుయాదవ్, రమేష్, కాట్రాజ్ యాదవ్, సతీష్‌యాదవ్ పాల్గొన్నారు.



## శ్రీవిద్యాభ్యాసకు వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :*



మణుగూరు మండలం సంతోష్‌నగర్ గ్రామంలోని శ్రీవిద్యాభ్యాస పాఠశాలకు శ్రీశ్రీనివాసన్‌మునిస్వామిఅండ్‌రాధాఅద్దంకి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శరత్ అద్దంకి ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. ఇప్పటివరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 7లక్షల 70వేల ఖరీదుచేసే పిల్లలకు సంబంధించిన అన్నివసతులు కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌సభ్యులు ఉల్లెందుల సురేష్, తూముల శ్రీనివాస్, దుర్గ్యాల సుధాకర్, జంపాల శ్రీనివాస్, నాసర్‌పాషా, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న ఆయుర్వేధ వైద్యశిబిరం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :*

ఈ నెల 22న సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని సీఈఆర్‌క్లబ్ నందు ఉచిత ఆయుర్వేధ వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ గురువారం తెలిపారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఈపీ ఆపరేటర్లకు మళ్లీ టెస్ట్ పెట్టాలి

**- మణుగూరు ఏరియా**

**ఎస్వోటూ జీఎంకు హెచ్ఎంఎస్ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో టెస్ట్‌లో ఫెయిలైన ఈపీ ఆపరేటర్లకు మళ్లీ టెస్ట్ నిర్వహించాలని కోరుతూ మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత ఆధ్వర్యంలో గురువారం ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. బ్రాంచి సెక్రెటరీ జి.రమేష్, ఈపీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ బాలమేళా

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :*



మణుగూరు జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మణుగూరు కాంప్లెక్స్ స్థాయి ఎఫ్ఎల్ఎన్ బాలమేళా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఎల్ఎన్ ట్యాలెంట్‌టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీవో వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ సెక్రెటరీ బ్రహ్మయ్య, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## రక్తహీనతపై శిక్షణ తరగతులు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ ప్రాంగాణంలో గురువారం అయోడిన్ డిఫైసెన్సీ రక్తహీనత గురించి అంగన్వాడి కార్యకర్తలకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో కాకతీయ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మర్రి దయాకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల వచ్చే రుగ్మతలను వివరిస్తూ పాటించాల్సిన జాగ్రత్తలు గురించి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో ప్రతి అంశాన్ని క్షున్నంగా తెలుసుకొని ప్రజలకు అన్ని రకాలుగ రక్తహీనతపై పూర్తి అవగాహన కల్పించే విధంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఎదిగే పిల్లలు, చిన్నారుల విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఐజిడి జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్, జలగం కవిత, కొత్తపల్లి క్రాంతికుమార్, సునిత, సరస్వతి, మంగిలాల్ అంగన్వాడి టీచర్‌లు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న సినీ హిరో గోపిచంద్

*కురవి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:*



భద్రకాళి సమేత వీరభద్రస్వామిని గురువారం సినిహిరో గోపిచంద్, సినీ నిర్మాత శ్రీనివాసరెడ్డిలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు త్వరలో జరిగే జాతర ఆహ్వాన పత్రికను వారికి అందజేశారు. అనంతరం వీరభద్రస్వామి కళ్యాణానికి సంబందించిన ప్రచార రథాన్ని ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్‌లు ఆలయ ప్రచార రథాన్ని ప్రారంభించారు.

## బయ్యారంలో ఉమ్మడి జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

*బయ్యారం,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:*

బయ్యారం మండలకేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 21,22,23 తేదీల్లో బయ్యారం క్రీడా మైదానంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వహకులు కోరుతున్నారు. మ్యాట్స్‌పై క్రీడలు నిర్వహిస్తున్నందున క్రీడాకారులు మ్యాట్ షూ ఏర్పాటు చేసుకోవాలన్నారు. గతంలో రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో అనేక క్రీడా పోటీలను నిర్వహించిన అనుభవం బయ్యారం స్పోర్ట్స్‌క్లబ్‌కు ఉందని నిర్వ హకులు తెలిపారు. క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నారు.



## విద్యార్థులకు వాటర్ ప్యూరెఫాయర్ అందజేత

*దంతాలపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



రామానుజపురం గ్రామంలో ఉన్నటువంటి ఎంపీఎస్ పాఠశాల నందు గల విద్యార్థుల కోసం, వారియొక్క మంచినీటి సమస్యను తీర్చడానికి ముందుకు వచ్చిన గ్రామ ఎక్స్ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓలాద్రి రమేష్ రెడ్డివాటర్ ఫ్యూరెఫాయర్ 12000 విలువ గలది దాతగా ఇప్పించడం జరిగింది. అలాగే పాత మోటర్ ని 3000 పెట్టి బాగుచేపియడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులందరు, అంగవాడి సిబంది, గ్రామ కార్యదర్శి అలాగే గ్రామ పెద్దలు తోట శ్రీను, యాకన్నా, రామూర్తి, నాగేష్, వెంకటనర్సు, పుల్లన్న, నాగయ్య, అర్జున్, ప్రదీప్ రెడ్డి, ఎల్లన్న, మనోజ్, శ్రవణ్, రమేష్, సోమన్న, మధు, లింగన్న, భద్రయ్య, అలాగే గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## తలనీలాల మాయంపై అధికారులు స్పందించి దర్గా అభివృద్ధికి కృషి చేయాలి

**-సిపిఎం మండల కార్యదర్శి మాదాసి యాకోబు డిమాండ్**

*పర్వతగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

పర్వతగిరి మండలం అన్నారుం షరీఫ్ సయ్యద్ యాకుబ్ షావాలి బాబా దర్గాలో తలనీలాలు మాయం చేశారనే చర్చ తెలంగాణ రాష్ట్ర మొత్తంలో ఎవరి నోటా విన్న తలనీలాలు మాయం చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు మాదాసి యాకుబ్ అన్నారం దర్గాలో మాట్లాడుతూ అందరూ తలనీలాలు మాయం చేశారని అంటున్నారు. ఇంతకీ తలనీలాలు మాయం చేసింది ఎవరు? వారి పేర్లు ఇంతవరకు అధికారులు ఎందుకు బయట పెట్టడం లేదు అని ప్రశ్నించారు. తలనీలాలు మాయం చేసిన విషయంలో ఎంతటి ఘనులు ఉన్న వారిని వదిలిపెట్టేది లేదన్నారు. లక్షల రూపాయలు దండుకున్నారు, లక్షణంగా విధులు నిర్వహిస్తున్నారు. వర్ఫ్ బోర్డ్ నియమ నిబంధనలను ఉల్లంఘించి ఎవ్వరికి తెలియకుండా అధికారులకు తెలియకుండా లక్షల్లో కుంభకోణం చేశారని, దర్గాలో విధులు నిర్వహిస్తూ కొంతమందితో చేతులు కలిపి లక్షల రూపాయలు దండుకున్నారు. వారిని వర్ఫ్ బోర్డు గుర్తించి వెంటనే విధుల నుంచి తొలగించి అక్రమార్కులు దండుకున్న లక్షల రూపాయలను జమ చేయాల్సిన అవసరం ఎంతైనా అధికారులపై ఉందని అన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి వారిని విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని దర్గా దగ్గర పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అక్రమార్కులు దోచుకున్న దబ్బును త్వరగా రికవరీ చేసి భక్తుల సదుపాయాల కోసం మరుగుదొడ్లను, దర్గా అభివృద్ధి కోసం వినియోగించాలని డిమాండ్ చేశారు.

## కేయూ జాతీయ సెమినార్‌కు కీలకోపన్యాసాకులుగా ఆచార్య హరగోపాల్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతిశాస్త్ర విభాగంలో ఆధ్వర్యంలో మార్చి 21, 22 తేదీలలో "భారతీయ సమాజంలో సంకీర్ణ రాజకీయాలు మరియు సామాజిక పరిస్థితి"అనే అంశంపై జరిగే జాతీయ సెమినార్ ప్రారంభ సమావేశానికి ముఖ్య ఉపన్యాసకులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ ని ఆహ్వానించినట్లు, తప్పకుండా హాజరవుతానని హరగోపాలక్ష తెలియచేసినట్లు కె.యు. రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ తెలిపారు. ఈ ఆహ్వాన పత్రిక అందజేసిన కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్.నాగరాజు, శంకర్, వినోద్ తదితరులు ఉన్నారు.



## ఎలక్ట్రీషియన్ వర్కర్స్ ఆత్మీయ సమ్మేళనం

**ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్**

*చంద్రుగొండ ప్రభాతవార్త*



చంద్రుగొండ మండలంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపా అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోపాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు. కార్యదర్శులు హాజరై నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పరిచయ కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు మాట్లాడుతూ లేబర్ కార్డు ప్రతి ఎలక్ట్రిషన్ తీసుకొని ఉండాలి అన్నారు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాన్ని ప్రతి ఎలక్ట్రిషన్ తెలుసుకోవాలని సూచించారు ప్రమాద బీమా కింద ఇచ్చే ఆరు లక్షల రూపాయలు కాకుండా ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు జిల్లా అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ ఎలక్ట్రిషన్ అందరూ కలిసి ఒక సంఘంలో ఏర్పడటం మంచిదన్నారు ఎందుకంటే ఎలక్ట్రీషియన్ కు ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలు యూనియన్ లో ఉంటే న్యాయం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా మండల అధ్యక్షులు ఆసిఫ్ మాట్లాడుతూ ప్రతి ఎలక్ట్రిషన్ నాణ్యమైన పనిని కస్టమర్ కు కనపరిస్తే వారు వేరే ఊరు నుండి ఎలక్ట్రిషన్లను పిలవడానికి ఇష్టపడరు అన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు దీన్ని దృష్టిలో పెట్టుకుని కస్టమర్లే దేవుళ్ళుగా భావించి కస్టమర్లను గౌరవించి జాగ్రత్తలు పాటిస్తూ పనిచేయాలన్నారు అలానే ఈ కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర మరియు జిల్లా. మండలాల. నాయకులకు మా మండల ఎలక్ట్రిషన్ యూనియన్ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోని జిల్లా ప్రధాన కార్యదర్శి బాబ్జి జూలూరుపాడు మండల అధ్యక్షులు సుగుణ రావు ప్రధాన కార్యదర్శి నరేష్ చంద్రుగొండ మండల ఉప అధ్యక్షులు బాబురావు ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేంద్ర ప్రసాద్ నజీర్ హైమద్ హబీబ్ రమేష్ లక్ష్మణ్ వెంకటాచారి పాల్గొన్నారు

## పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ యనమల రాంబాబు విశ్వవిద్యాలయ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పార్ట్ టైంఅధ్యాపకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఫుల్‌వర్క్ లోడ్‌తో పనిచేస్తున్న అర్హతగల పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని, పీరియడ్ రెమ్యూనరేషన్‌ని వెయ్యి రూపాయలకు పెంచాలని, పార్ట్ టైం అధ్యాపకులకి కూడా పరిపాలనా పదవులలో అవకాశం కల్పించాలనే మూడు ప్రధాన డిమాండ్లను వైస్ ఛాన్సలర్, రిజిస్టార్‌ల దృష్టికి తీసుకెళ్లటం జరిగిందని తెలియేజేశారు. ఈ మూడు ప్రధాన డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించిన వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పార్ట్ టైం అధ్యాపకులని కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అవకాశం కల్పించే విషయాన్ని ఎగ్జిక్యూటివ్ కమిటీలో పెట్టి నిర్ణయం తీసుకుంటామని పీరియడ్ రెమ్యూనరేషన్ ని పెంచే విషయాన్ని ఉన్నత విద్యా మండలి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పెంచే ప్రయత్నం చేస్తామని పరిపాలనా పదవులలో కూడా అవకాశం కల్పిస్తామని హామీఇచ్చారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కుప్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్రనాయక్, డాక్టర్ శేషు, డాక్టర్ బక్కి శ్రీనివాస్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ కుర్ర రాజన్న, డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సరిత, డాక్టర్ రాజేందర్, డాక్టర్ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## అక్రమ ఇసుక రవాణా మానుకోకసోతే

**ఇక పిడియాక్టు కేసులే : తహశీల్దార్**

**అక్రమ ఇసుకాసూరుల బైండోవర్లు**

*నెల్లికుదురు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

మండలంలోని ఆకేరువాగు పరివాహాక వివిధ గ్రామాల పరిసరాల నుండి అక్రమ ఇసుక రవాణా చేసె ఇసుకాసూరులు ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా చేయడం మానుకోకసోతే కఠినమైన పిడియాక్టు కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్దానిక తహశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు. గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ....మండలంలో వివిధ గ్రామాల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తు, కేసులైన వారిని గుర్తించి గత రెండు రోజులుగా తహశీల్దార్ ముందు బైండోవర్ కార్యక్రమాలు చేపడుతున్నామని, మిగితా వారిని కూడ పలిపించి బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా చట్టం ముందు ముద్దాయిలుగా నిలపడాల్సి వస్తుందని హెచ్చరించారు.

## విద్యుత్‌షాక్ కేసులో 8మందిపై కేసు నమోదు : ఎస్సై

*నెల్లికుదురు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



మండలంలోని మేచరాజుపల్లి శివారు పడమటిగడ్డ తండాకు చెందిన కొందరు వ్యక్తులు విద్యుత్ షాక్‌తో చాపలు పట్టడం కోసం చేసిన ప్రయత్నంలో ఓవ్యక్తి విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందగా, 8మందిపై కేసు నమోదైనట్లు స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. గురువారం విలేకులతో ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మేచరాజుపల్లి శివారు ఆకేరువాగు లో అక్రమంగా విద్యుత్‌లో చేపలు పట్టుండగా జాటోతు రెడ్యా (27) విద్యుత్ షాక్ గురై అపస్మారక స్దితిలోకి పోయిన వెంటనే తొర్రూరు అస్పత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందినట్లుగా మృతుని బార్య మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పడమటిగడ్డ తండాకు చెందిన దారంసోత్ రెడ్యా, దారంసోత్ బీకు. గుగులోతు రాజు, గుగులోతు సోములు, గుగులోతు మోహన్, బాదావత్ తిరుమలేష్, జాటోతు నర్సింహ, జాటోతు వాసు 8మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## హడలెత్తిస్తున్న దోమల బెడద

**పొంచి ఉన్న విషజ్వరాలు**

**ఇబ్బందులు పడ్తున్న ప్రజలు**

*నెల్లికుదురు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో కోతులు బెడద, దోమలు మోతతో హడావుడి చేస్తూ, హడలెత్తిస్తున్నా యని, ఈలాగే కొనసాగితే విషజ్వరాల బారిన పడటం ఖాయమని ప్రజలు అందోళన చెందుతున్నారు. సాయిత్రం సమయంలో భస్టాండ్ ఏరియాలో వివిధ పనులకోసం షాపుల వద్దకు వచ్చిన ప్రజలు, టీ స్టాల్ల వద్ద కాసేవిస్తు ముచ్చాడిద్దామనే విశ్రాంతి సమయాన్ని కాస్త దోమలతో మోత, అవి కుడితే వచ్చే డెంగీ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడాల్సి వస్తుందని షాపుల వద్దకు వినియోగదారులు రావాలంటే ఇబ్బందులు పడ్తున్నారని నిర్వాహాకులు వాపోతున్నారు. సర్పంచ్‌లు ఉంటే వారికి చెప్పె వారమని, సర్పంచ్‌లు లేకపోవడంతో ప్రజలను ఇబ్బందులు పెడ్తున్న కోతుల, దోమలను నివారించే పరిస్దితిని ఎవ్వరికి చెప్పాలో అర్దం కావడం లేదని వాపోతున్నారు. గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ అధికారి ప్రత్యేక చొరవచూపి కోతుల బెడద తీర్చకపోయినా..! దోమల బాదనుండి ప్రజలను విముక్తులను చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# గోదాములకు చేరుతున్న సన్నబియ్యం

*గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

సిఎంఆర్ కింద ప్రభుత్వం సేకరించిన సన్న ధాన్యపు బియ్యం ఎఫ్‌సిఐ గోదాములకు చేరుతున్నాయి. రేషన్ దుకాణాల ద్వారా రేషన్‌కార్డుదారులకు సన్నబియ య్యం అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చే దిశగా, అదేవిధంగా వసతిగృహాలకు, మధ్యాహ్న భోజనం కొరకు పాఠశాలలకు



యదావిధిగా సన్న బియ్యం అందివ్వనున్న క్రమంలో మిల్లర్ల నుండి బియ్యం గోదాములకు చేరుతున్నాయి. సన్న బియ్యాన్ని నిల్వ చేసేందుకు సివిల్ సప్లయ్స్ శాఖ యంత్రాంగం, సిడబ్లు ్యసిల సంయుక్త ఆధ్వర్యంలో ఎంపిక చేసుకున్న గోదామలుకు వీటిని తరలిస్తున్నారు. ఈ సంవత్స రం గూడూరులో ఉన్న నెక్కొండ వ్యవసాయమర్కెట్ కమిటీకి చెందిన గోదామును కూడా సన్న బియ్యం నిల్వలకు ఉపయోగిస్తున్నారు. దాదాపు 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగి ఉన్న ఈ గోదామలోకి రెండు రోజులుగా మిల్లర్లు తమ ధాన్యాన్ని తరలిస్తున్నారు. లారీల ద్వారా గోదాంకు చేరుతున్న సన్న బియ్యం బస్తాలను డంప్ చేసి లాట్లు పెడుతున్నారు. వానాకాలం సాగుకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా గడచిన రెండు మాసాల్లో సన్న ధాన్యం సేకరించి సిఎంఆర్ కింద మిల్లర్లకు అప్పగించిన విషయం తెలిసిందే. మహబూబాబాద్ జిల్లాలో కూడా సేకరించిన సిఎంఆర్ ధాన్యం మిల్లింగు తర్వాత వాటిని నిర్థేశిత గోదాములకు తరలిస్తున్నారు. ఇందులో భాగంగా గూడూరులోని ఎంఎంసి గోదాములోకి కూడా ఈ సన్న బియ్యం చేరుతున్నాయి.

# ఒలంపియాడ్‌లో అరవింద విద్యార్థుల ప్రతిభ

*గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

రామానుజ శ్రీనివాసన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర, జిల్లా స్థాయి ఒలంపియాడ్‌లో గూడూరు అరవింద విద్యాలయానికి చెందిన పలువురు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదరి ్శంచారు. గణితం, సైన్స్ విభాగాల్లో వేరువేరుగా నిర్వహించిన ఈ ఒలంపియాడ్ ప్రతిభాపాటవ పోటీ పరీక్షల్లో అరవింద విద్యాలయం నుండి పాల్గొన్న విద్యార్థుల్లో ఇద్దరు రాష్ట్రస్థాయిలో, ఇరవై మంది జిల్లా స్థాయిలో నిలిచి తమ ప్రతిభను



చాటుకున్నారు. రాష్ట్రస్థాయిలో 5, 6వ స్థానాల్లో పింగిలి ఆద్య, హెచ్చు రక్షితలు నిలవగా, ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో పింగిలి అద్వైత్ ప్రథమ స్థానం సాధించగా, మహబూబాబాద్ జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కన్న శ్రీవర్షిని, హెచ్చు రక్షిత, గొగ్గల శ్లోకలు దక్కించుకున్నారు. మరో 16 మంది విద్యార్థులు జిల్లాస్థాయి కన్సో లేషన్ బహుమతులు దక్కించుకున్నారు. పాఠశాల యాజమాన్యం ఈ వివరాలను మీడియాకు వెల్లడించింది. కాగా గురువారం ఆ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఒలంపియాడ్‌లో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను వారికి గైడ్స్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయులు పింగిలి భవాని, భూక్య నాగరాజు, నీలం అనిల్, బత్తుల దేవిక, మమత, అనితలను పాఠశాల కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# గూడూరు కానిస్టేబుళ్లకు ఎస్పీ అవార్డులు

*గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

గూడూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్ల రాజేష్, అమృలకు జిల్లా ఎస్పీ రాంనాథ్‌కేకన్ ఉత్తమ సేవా అవార్డులను బహుకరించారు. మహబూబాబాద్‌లో జిల్లాస్థాయిలో నిర్వహించిన సెమినార్ సందర్భంగా ఎస్పీ చేతుల మీదుగా ఈ ఇద్దరు కానిస్టేబుళ్ల ప్రశంసాపత్రాలు అందుకున్నారు. నేరాల నివారణకు సంబంధించి విధి నిర్వహణలో చూపిన అంకితభావం, సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు వీరికి ఈ ప్రశంసా పత్రాలు అందజేసినట్లు గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా కానిస్టేబుళ్ల ఇద్దరిని ఈ అధికారులు అభినందించారు.



# మహాశివరాత్రి కరపత్రాల ఆవిష్కరణ

*గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

గూడూరులోని సనాతన శివాలయంలో ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినం సందర ్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలతో రూపొందించిన కరపత్రాలను, వాల్‌పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. మహాశిరాత్రి



పర్వదినం సందర్భంగా ఆరోజు ఉదయం నుండి రాత్రి వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వేకువజాము నుండే భక్తుల సర్వదర్శన కార్యక్రమాలతో ప్రారంభమై అభిషేకాలు, ప్రత్యేక పూజలు రోజంతా కొనసాగుతాయి. అదేరోజు రాత్రి ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణోత్స వ వేడుక నిర్వహిస్తారు. దీనికి సంబంధించి ముద్రించిన కరపత్రాలను, వాల్‌పోస్టర్లను గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు విడుదల చేసారు. మహాశివరాత్రి వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, కన్నబోయిన వెంకన్న, ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి పెసరి శివ, దుర్గాల సోమశేఖర్, కందికొండ శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, ఆదినారాయణ, సూరయ్య, ఆలయ అర్చకులు భానుశాస్త్రి, పాండే పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

*కొత్తగూడ ఫిబ్రవరి 20 ప్రభాత వార్త*

ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి, టీపాస్ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు



వేసి గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ గుగులోతు స్వరూప కోరారు. కొత్తగూడ లోని పాఠశాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శాసనమండలిలో ఉపాధ్యాయ సమస్యలను లేవనెత్తడానికి వాటి పరిష్కార మార్గాలను చూపడానికి ప్రశ్నించే గొంతుక అయిన పులి సర్వోత్తమ్ రెడ్డి ని గెలిపించుకోవాలని అన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లోని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు యాదగిరి మురళి, ప్రధాన కార్యదర్శి తోటకూర మధు, బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, కొట్టే శ్రీనివాస్, స్వామి నాయక్, వీరునాయక్ పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ కు ఏఎస్ఐ పదోన్నతి

*గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*


గూడూరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బిచ్చా నాయక్ ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. పోలీస్ శాఖలో 20 ఏళ్ల క్రితం కానిస్టేబుల్ గా విధుల్లో చేరిన బిచ్చ నాయక్ గూడూరు పోలీస్ స్టేషన్లో ఐదు సంవత్సరాలుగా హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా పదోన్నతి పొందిన నేపథ్యంలో గురువారం జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఏఎస్ఐ గా బాధ్యతలు చేపట్టారు.




# ఎరువుల దుకాణాల తనిఖీ

*గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

గూడూరు మండలంలోని తీగలవేణి, గాజులగట్టు, గూడూరు, బొద్దుగొండ గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను మహబూబాబాద్ ఎడిఎ



శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల దుకాణదారులతో మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్ లు ఏ రోజుకారోజు వ్యవసాయ అధికారి దగ్గర అప్డేట్ చేయించుకోవాలని అన్నారు. యూరియాను ఎక్కువ మోతాదులో కాకుండా అధికారుల సూచనల మేరకు తగిన మోతాదులో వాడాలని చెప్పారు. రైతులందరికీ అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచుతామని, ఎటువంటి కొరత లేకుండా చూస్తామని చెప్పారు. అదేవిధంగా తీగలవేణి గ్రామంలో డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వేను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల వ్యవసాయాధికారి ఎండి అబ్దుల్ మాలిక్, ఏ ఈ ఓ మధు, రైతులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులతోనే లాభం

*గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు అధిక దిగుబడులు ఇస్తాయని, దీనిని రైతులందరూ గమనించాలని ఆగ్రోటెక్ ప్రతినిధులు అశోక్ రెడ్డి,



బిక్కు, గొట్టం నవీన్ లు కోరారు. మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో శుక్రవారం రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన కలిగించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయని, క్రమంగా భూసారం, పంట దిగుబడి కూడా తగ్గిపోతున్నదని అన్నారు. సేంద్రీయ ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులు తగ్గించుకోవచ్చని, మొక్కలకు కావాల్సి న పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచవచ్చని రైతులకు సూచించారు.

# సైబర్ నేరాలపై అవగాహన..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త ఫిబ్రవరి20:*

ప్రతీ ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురికావద్దని ఎల్ఎండీ ఎస్ఐ వివేక్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలో గురువారం సాయంత్రం సైబర్ నేరాలు, డ్రగ్స్ తదితర అంశాలపై ఇంజినీరింగ్, డిప్లొమా విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువకులు క్రమశిక్షణతో ఉండాలని భవిష్యత్తు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని సహకారం దిశగా వెళ్లాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని, బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఒక ప్రణాళికమైన జీవితాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనం తెచ్చి...ఊరేగించి...

## సారాలమ్మ జాతర సందడి

**గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని జగనా న్నాయకులగూడెంలో సారాలమ్మతల్లి జాతర రెండవ రోజు జోరుగా సాగింది. తుడుం మోతలు, పూనకాల కేకలతో గ్రామం దద్దరిల్లింది. ఆదివాసీ సాంప్రదాయ రీతిలో జాతర నిర్వహణకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జాతర ప్రారంభమైన మొదటిరోజు రాత్రే కొత్తగూడ మండలం పగిడెపల్లి గ్రామం నుండి తరలించిన పగిడిద్దరాజు పడిగెను భక్తులు ఊరి పొలిమేరల్లో ఎదుర్కొని సారాలమ్మ గుడికి తరలించారు. తిరిగి గురువారం ఉదయం నుండి పడిగెను గ్రామంలోని ఇంటింటికి ఊరేగించారు. ప్రతి ఇంట ఈ ఊరేగింపుకు నీళ్ల ఆరబోసి మంగళహారతులు పట్టారు. తమ కోర్కెలు తీర్చాలంటూ మొక్కుకున్నారు. అదే విధంగా జాతర సాంప్రదాయంలో భాగంగా గ్రామ సమీపంలోని సూర్యుని గుట్ట నుండి వనం తరలింపు పేరుతో లంకను (భారీ వెదురు బొంగు) సారాలమ్మ తల్లి రూపంగా గ్రామానికి తరలించి ఆదివాసీల సామూహిక సంబురాల మధ్య వీధుల్లో ఊరేగించి గుడికి తరలించారు. అక్కడ లంకను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి సమయంలో గుడి మెలుగుడు వేడుక ఘనంగా నిర్వహించారు. జాతర పూజారి తాటి సుధాకర్, వేల్పుల పూజారి పెనక లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా వడ్డెలు తమదైన శైలిలో హోరెత్తించారు. ఇదిలా ఉండగా మూడవ రోజు వేడుకలో భాగంగా ఈనెల 21న (శుక్రవారం) సారాలమ్మతల్లి, వేల్పుల దేవతలు, పెద్దమ్మతల్లికి వేరువేరుగా భక్తులు బోనాలు సమర్పిస్తారని, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులు దేవతలను దర్శించుకుంటారని నిర్వాహకులు పెనక నాగయ్య, సోలం సాగర్ తెలిపారు. రెండవ రోజు వేడుకల్లో జాతర పెద్దలు, మాజీ సర్పంచ్ పెనక రాంమూర్తి, తాటి శ్రీను, పెనక దేవేందర్, మూతి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

## మార్చి 5నుంచి 25వరకు పరీక్షల నిర్వహణ... జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలకు పక్కా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సమన్వయ సమావేశానికి ఏసిపి పండారి నితిన్ చేతన్, ఇంటర్మీడియట్ పరీక్షల నోడల్‌అధికారి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో కలెక్టర్ రిజ్వాన్‌బాషా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల వార్షిక పరీక్షలు మార్చి5వ తేదీ నుండి 25వ తేదీవరకు 17కేంద్రాలలో నిర్వహిస్తున్నామని, పరీక్షలు రాసేందుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 4251మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4694 మంది మొత్తంగా 8945మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 9పరీక్ష కేంద్రాలు ఉన్నట్లు, మూడు పరీక్ష కేంద్రాలు స్టేషన్ఘన్పూర్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 5పరీక్ష కేంద్రాలు నర్మెట్ట, దేవరుప్పుల, జాఫర్గడ్, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఉదయం 8గంటల వరకే చేరుకోవాలని తెలియజేశారు. సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపులో అత్యంత భద్రత తీసుకోవాలన్నారు. విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరేవిధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరాకు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో, తాగునీరు శానిటేషన్ సౌకర్యాలు అన్నిపరీక్ష కేంద్రాలలో వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్షాకేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాల కవరు సీలుతీయటం, జవాబు పత్రాలను కవరులో ఉంచి సీలువేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. చీఫ్ సూపరింటెంట్ తప్ప మిగతావారికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో 144సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు. ఫ్లయింగ్‌స్క్వాడ్, సిట్టింగ్‌స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సంబంధిత అధికారిచే జారీచేయబడిన ఐడికార్డులు ఉంటేనే తప్ప ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే టెలిమానస్‌ను సంప్రదించాలన్నారు. ఆన్లైన్ సౌకర్యం కల్పించి టోల్ ఫ్రీ నెంబర్ 14416 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలెక్టరేట్లో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగు తుందని, ఉదయం 7గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు నిరంతరంగా పనిచేస్తుందని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి దినేష్ రెడ్డి, జిల్లా వైద్య అధికారి మల్లికార్జునరావు, విద్యాశాఖ అధికారి రమేష్, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.. రామంజాపూర్ ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**

విద్యార్థులకు నాణ్యమైన, విద్య, భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశించారు. మండలంలోని రామంజాపూర్ ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ మెనూ ప్రకారంగా భోజనం నాణ్యతంగా, రుచికరంగా అందిస్తున్నారా.., విద్య బోధిస్తున్న తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డైనింగ్ హాల్, పడక గదులు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని, ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆదివారం మెనులో విద్యార్థులకు అందించే భోజనం ఫోటోలు గూగుల్ షీట్ లో పంపాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు చేపడతామని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# క్రెడిట్ కార్డులతో మోసాలు

## ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుతో మోసపోయిన వ్యక్తి
## ఎలాంటి లావాదేవీలు చేయకుండానే చార్జీలు
## కార్డు ఇచ్చే సమయంలో ఎలాంటి చార్జీలు ఉండవన్నారు

**మహబూబాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**



జిల్లాలో రోజురోజుకు క్రెడిట్ కార్డుల మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. క్రెడిట్ కార్డులో పనిచేసే వారు కార్డులు ఇచ్చే ముందు మీకు ఎలాంటి చార్జీలు పడవని చెప్పి ఆపై చార్జీలు వేసి ప్రజలను మోసం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లాకేంద్రానికి చెందిన ముస్తాఫా అనే వ్యక్తి తెలిపిన వివరాల ప్రకారం గత రెండు నెలల క్రితం వరంగల్‌కి వెళ్లి వస్తుండగా రైల్వే స్టేషన్‌లో ఉన్న సమయంలో క్రెడిట్ ఇస్తామని క్రెడిట్ కార్డులో పనిచేసే వ్యక్తి వచ్చి క్రెడిట్ కార్డు తీసుకోండని మీకు ఎలాంటి చార్జీలు ఉండవని చెప్పడంతో నేడు అత్యవసర సమయంలో ఉపయోగించుకోవచ్చని ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు తీసుకోవడం జరిగిందన్నారు. కార్డు తీసుకున్న నాటి నుండి ఇంతవరకు దానిని కనీసం ఆక్టివేషన్ కూడా చేయలేదు. ఇటీవల తన సెల్‌ఫోన్‌కు మీరు రూ.3657/- డ్యూ ఉన్నట్లు మెసెజ్ రావడంతో మెసెజ్ చూసిన ముస్తాఫా అవాక్కాయ్యాడు. ముస్తాఫా మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి మోసాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. క్రెడిట్ కార్డు ఇస్తామని ఎవరు వచ్చిన వారు చెప్పే మాయ మాటలు నమ్మకుండా మీరు ఎలాంటి చార్జీలు పడవని మీరు రిటన్‌గా రాసియాలని అడిగితే అప్పుడు వారి అసలు నిజస్వరూపం బయటపడుతుందన్నారు. ఇలాంటి మోసగాళ్లను గుర్తించి సంబందిత అధికారులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రజలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీస్ శాఖ కృషిచేస్తుందని, వాటికి ఇతర శాఖలన్ని సహకారం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టే దిశగా దృష్టి సారించాలని, గంజాయి ఒక సామాజిక దురాచారంగా తయారైందన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రతి పట్టణ మండల, గ్రామ స్థాయిలో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం కలసి మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి గంజాయి వివిధ మార్గాల ద్వారా రవాణాలో ఉందని వాటిపై పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు నిఘా పెట్టి నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల సరఫరా ఎక్కువగా ఉందని అటువంటి ప్రాంతాల్లో పోలీస్‌శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గంజాయికి బానిసైన వారి కోసం మెడికల్ విభాగం ఆధ్వర్యంలో డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వినియోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి పాఠశాలలో, కళాశాలలో మాదక ద్రవ్యాలపై యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్‌టొప్పో, వీరబ్రహ్మచారి, ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్, డియంహెచ్‌వో మురళిధర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డ్రగ్‌ఇన్‌స్పెక్టర్ ఉమారాణి, డాక్టర్ వెంకట్రాములు, దేశిరాం, మదార్, నర్సింహస్వామి, శ్రీనివాస్, లీల, శ్రీరాములు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

